



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 279 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 15 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 279 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 15 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

- ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 15 నుంచి 19 వరకు విదేశీ పర్యటన
- తొలుత సైప్రస్, తర్వాత కెనడా, చివరగా క్రొయేషియాలను సందర్శన
- కెనడాలోని కాననాస్కిస్‌లో జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- ఇంధన భద్రత, ఏఐ, క్వాంటం అంశాలపై కీలక చర్చల్లో భాగస్వామ్యం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌కు, తొలిసారిగా క్రొయేషియాకు భారత ప్రధాని
- యూరోపియన్ యూనియన్‌తో బంధాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి



వివరాలు 2లో..

## అందుకే జగన్ అంటే నమ్మకం... బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు

- తల్లికి వందనంపై చంద్రబాబు మాట తప్పారంటూ రోజా ఫైర్
- కేంద్రీయ విద్యాలయాల్లో చదివేవారిని అనర్హులను చేశారని ఆరోపణ
- మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి బాబు గారూ అంటూ ట్వీట్



పెన్ పవర్ డెస్క్:తల్లికి వందనం పథకం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పుతోందని, తల్లులను మోసం చేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల

వివరాలు 2లో..

### నా తండ్రి ఇలాగే మరణించారు..
## వారి బాధను అర్థం చేసుకోగలను

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష
- దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- హెూంశాఖ సెక్రటరీ నేతృత్వంలో మరో ప్రత్యేక బృందం
- లభ్యమైన బ్లాక్ బాక్స్, విశ్లేషణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:"నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు.. నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను

వివరాలు 2లో..

## కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

- కూర్మలో ఆధ్యాత్మిక కేంద్రానికి నిప్పు, భారీ ఆస్తి నష్టం
- దుండగుల పనేనని నిర్వాహకుల ఆరోపణ, దర్యాప్తు ముమ్మరం
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- లోతైన విచారణ జరపాలని పోలీసులకు ఆదేశం
- కూర్మ గ్రామ పునరుద్ధరణకు పూర్తి సహాయంపై భరోసా



పెన్ పవర్ డెస్క్: శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది. ఆధ్యాత్మిక చింతనతో, ప్రకృతి ఒడిలో జీవనం సాగించే ఈ గ్రామంలోని ఇస్కాన్ రాధాకృష్ణ మందిరం కొన్నిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేక

వివరాలు 2లో..

# రైతులను రౌడీలుగా చూపిస్తూ కేసులా?

## చంద్రబాబుపై వైయస్ జగన్ ఫైర్

- రైతులను పరామర్శించడానికి వెళ్తే టీడీపీ వాళ్లను ఉసిగొల్పుతారా..?
- మా ప్రోగ్రాం డైవర్ట్ చేసేందుకు ఇలా చేయించడం దుర్మార్గం
- సోషల్ మీడియా వేదికగా మాజీ సీఎం జగన్ ఫైర్



పెన్ పవర్ డెస్క్: ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనలో నిరసనల పేరిట ఉద్రిక్తతలకు కారణమైనవాళ్లను వదిలేసి.. అమాయక ప్రజలపై, రైతులపైనా కేసులు పెట్టడాన్ని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి( తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యను డైవర్ట్ చేయడానికి చంద్రబాబు సర్కార్ చేయిస్తున్న మరో దుర్మార్గమని ఎక్స్‌లో మండిపడ్డారాయన. చంద్రబాబు గారూ.. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతుంటే, వారిని పరామర్శించి భరోసా ఇవ్వడానికి ప్రకాశం జిల్లా పొదిలి నేను వెళ్తే, ఆ కార్యక్రమాన్ని డైవర్ట్ చేయడానికి మీరు కుట్ర చేయడం భావ్యమా?. రైతులను పరామర్శించే ఈ కార్యక్రమానికి సంఘీభావంగా దాదాపు 40 వేలమంది రైతులు, ప్రజలు తరలివస్తే, మేం వెళ్తున్న మార్గంలో మీరు 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారిని ఉసిగొల్పి, రాళ్లు విసిరి గలాటా చేయించారు. కాని ప్రజలు, రైతులు ఆ పన్నాగాన్ని అర్థం చేసుకుని అత్యంత సంయమనంతో వ్యవహరించారు.

వివరాలు 2లో..

### వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే
## ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

- తల్లికి వందనంపై వైసీపీ ఆరోపణలు
- రూ.13 వేలు ఇచ్చి మిగతా రూ.2 వేలు లోకేశ్ జేబులోకి వెళ్లాయని ఆరోపణ
- తీవ్రంగా స్పందించిన మంత్రి సవిత
- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని ఫైర్

వివరాలు 2లో..



## పాములేరు వాగులో ఇద్దరు యువకులు గల్లంతు....

### ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు... మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ....

**దేవీపట్నం/మారేడుమిల్లి,పెన్ పవర్,జూన్14:**అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం పాములేరు వాగులో శనివారం మధ్యాహ్నం ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. విజయవాడకు చెందిన పదిమంది స్నేహితులతో మారేడుమిల్లి విహారయాత్రకు వచ్చి పాములేరు వాగులో స్నానం చేస్తుండగా సాదీష్(23),రవితేజ(30) గల్లంతు అయ్యారని మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ తెలిపారు.తోటి స్నేహితులు వారిని రక్షించేందుకు ప్రయత్నించి విఫలం అయ్యారని పేర్కొన్నారు.ఎస్డీఆర్ఎఫ్ బృందాలు,సహకారంతో మారేడుమిల్లి పోలీసులు,గాలింపు చర్యలు చేపట్టామని సీఐ అన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి!



- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడి అవతారం
- మున్సిపల్ ఆఫీస్ నుంచి గాంధీనగర్‌కు స్వయంగా చెత్త వాహనం డ్రైవింగ్
- ఇంటింటికీ తిరుగుతూ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పన
- పారిశుద్ధ్య కార్మికుల పనితీరును నేరుగా పరిశీలించిన ఎమ్మెల్యే

పెన్ పవర్ డెస్క్:నల్గొండ జిల్లా మిర్యాలగూడలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడిగా మారి అందరినీ ఆశ్చర్యపరిచారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచే దిశగా ఆయన ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఉదయం మున్సిపల్

వివరాలు 2లో..

## జగన్ పర్యటనలో రాళ్ల దాడి...

### వైసీపీ ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసులు, మరో 15 మంది అరెస్ట్

- ఈ నెల 11న పొదిలిలో పర్యటించిన జగన్
- వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడినట్టు ఆరోపణలు
- ఎమ్మెల్యే బూచేపల్లికి పోలీసుల నోటీసులు, కొనసాగుతున్న అరెస్టులు

పెన్ పవర్ డెస్క్: ప్రకాశం జిల్లా పొదిలిలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా, మరో 15 మంది వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేశారు.

వివరాలు 2లో..



## విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదు..

### మోదీకి లేఖ రాసిన కేఏ పాల్

- అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిపై కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు
- పౌర విమానయాన శాఖకు రామ్మోహన్ నాయుడు తగరని పాల్ అభిప్రాయం
- మంత్రి ఉత్సాహవంతుడే అయినా, అనుభవం, పరిణతి లేవని వ్యాఖ్య
- సున్నితమైన, సాంకేతిక శాఖ నిర్వహణ కష్టమని పేర్కొన్న పాల్
- ఆ శాఖను రామ్మోహన్ నుంచి వెనక్కి తీసుకోవాలని ప్రధాని మోదీకి సూచన



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రాజధాని ఏంటంటే?

వైసీపీ అధినేత జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అంటే లేదనే తెలుస్తుంది. రాష్ట్రం మరోసారి విభజన కాకుండా ఉండాలంటే మూడు రాజధానులు అవసరమని ఇప్పటికీ జగన్ నమ్ముతున్నారు. గత ఎన్నికలకు మూడు రాజధానుల నినాదంతోనే వైఎస్ జగన్ వెళ్లారు. అయితే మూడు ప్రాంతాల ప్రజలు జగన్ పార్టీని ఆదరించలేదు. దీంతో రాజధాని అమరావతి అంశం మూడు ప్రాంతాల్లో పనిచేసిందని వైసీపీ నేతలు కూడా నమ్ముతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు అమరావతిని రాజధానిగా కొనసాగిస్తే గెలిచే వారమని చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ వంటి వారయితే మూడు రాజధానుల కథ ముగిసిందన్నట్లుగా మాట్లాడారు.

**అదే ప్రధాన కారణమయితే...**

అయితే గత ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతినడానికి అమరావతి కారణం కాదని జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. అమరావతి రాజధాని అంశమే ప్రధానంగా మారితే ఇటు రాయలసీమ, అటు ఉత్తరాంధ్రలో ఎందుకు ఊడ్చుకుపోతామని ఎదురు ప్రశ్నిస్తున్నారట. అసలు గత ఎన్నికలలో ఓటమికి అమరావతి కారణం మాత్రం కాదని, ఓట్ల శాతం ఒక్కసారిగా పెరగడంతో పాటు ఈవీఎంల వల్లనేనని జగన్ ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని తెలిసింది. చంద్రబాబు నాయుడు కేవలం అమరావతి రాజధానికి మాత్రమే నిధులు ఖర్చు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలు కూడా అందచేయకపోవడం తమకు కలసి వస్తుందని అంటున్నారట.

**వేల కోట్లు పోసి...**

రాజధానిలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా, అక్కడ దశల వారీగా అభివృద్ధి చేయాల్సిన సమయంలో ఒక్కసారి అప్పులు చేసి నిధులు కుమ్మరించడాన్ని కూడా ఇతర ప్రాంతాల ప్రజలు తప్పుపడుతున్నారని జగన్ సీనియర్ నేతల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అందుకే వెన్నుపోటు దినం పిలుపు నిస్తే రాష్ట్రం నలుమూలల ఉత్తరాంధ్ర, రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, ప్రజలు వెల్లువెత్తడానికి కూడా కారణం ప్రభుత్వం పెల్లుబుకుతున్న అసంతృప్తి మాత్రమేనని అంటున్నారట. వచ్చే ఎన్నికల్లో కూడా అమరావతి రాజధాని అని మ్యానిఫేస్టోలో పెట్టే అవకాశం మాత్రం కనిపించడం లేదు. అయితే అదే సమయంలో రాజధాని ప్రస్తావన లేకుండానే ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారని తెలిసింది.

**మం నలభై వేల ఎకరాలను...**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎన్ని నిధులు వెచ్చించినా నాలుగేళ్లలో పనులు పూర్తి కావని, అయితే కొన్ని కీలక సంస్థలను మాత్రం ఇతర ప్రాంతాలకు తరలించడంతో పాటు రాజధానికి మరో నలభై వేల ఎకరాలను సేకరించడం కూడా అనవసరమన్న అభిప్రాయంలో వైఎస్ జగన్ ఉన్నారని చెబుతున్నారు. రాజధాని అంశంపై ఎవరూ మాట్లాడవద్దని కూడా సీనియర్ నేతలకు జగన్ సూచించినట్లు తెలిసింది. దీనిపై పార్టీ స్టాండ్ తాను మాత్రమే ప్రకటిస్తానని, అది అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటుందని చెబుతున్నారు. అంతే తప్ప ఇప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు మూడు రాజధానుల నుంచి వెనక్కు మళ్లారని మాత్రం అనుకోవద్దని కూడా జగన్ చెబుతుండటం విశేషం.

### నా తండ్రి ఇలాగే మరణించారు..

# వారి బాధను అర్థం చేసుకోగలను

- మొదటి పేజీ తరువాయి

పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు.శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. "బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు.దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, "హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి!

- మొదటి పేజీ తరువాయి

కార్యాలయం నుంచి గాంధీనగర్ వరకు చెత్త సేకరణ వాహనాన్ని ఆయనే స్వయంగా నడుపుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాలినడకన ఇంటింటికీ తిరుగుతూ పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను స్థానికులకు తెలియజేశారు. ప్రజల నుంచి చెత్తను సేకరించారు. అంతకుముందు, పారిశుద్ధ్య కార్మికులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు వారి పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. మిర్యాలగూడను ఒక పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు.

# ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

దేశంలో ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం తెలిసిందే. ఈ కీలక పరిణామం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన తొలి విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు ఆయన సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో పర్యటించనున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఇచ్చిన నూతనోత్సాహంతో ప్రధాని చేపడుతున్న ఈ యాత్ర, అంతర్జాతీయంగా భారత్ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటన వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శనివారం అధికారికంగా ప్రకటించింది.

**సైప్రస్ పర్యటన**

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జూన్ 15, 16 తేదీలలో సైప్రస్‌లో ఉంటారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పర్యటన ఖరారైంది. విశేషమేమిటంటే, రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. నికోసియాలో అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. అనంతరం లిమాసోల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ఈ భేటీలు మధ్యధరా ప్రాంతం మరియు యూరోపియన్ యూనియన్‌తో భారతదేశపు వ్యూహాత్మక బంధాలను కొత్త శిఖరాలకు చేర్చుతాయని ఆశిస్తున్నారు.

**కెనడాలో జీ-7 సదస్సు**

ఆ తర్వాత, జూన్ 16, 17 తేదీల్లో కెనడాలోని కాననాస్కిస్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక జీ-7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ఆయన ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ప్రధాని మోదీ జీ-7 సదస్సులో పాలుపంచుకోవడం ఇది వరుసగా ఆరోసారి కావడం గమనార్హం. ఈ వేదికపై ఇంధన భద్రత, ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ)-ఇంధన రంగాల అనుసంధానం, క్వాంటం టెక్నాలజీ వంటి కీలక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకుంటారు. పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించనున్నారు.

**చారిత్రక క్రొయేషియా పర్యటన**

ఈ విదేశీ పర్యటన చివరి అంకంలో, జూన్ 18న ప్రధాని మోదీ క్రొయేషియాను సందర్శిస్తారు.

క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెన్కోవిక్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరగనుంది. ఒక భారత ప్రధాని క్రొయేషియాలో పర్యటించడం ఇదే ప్రప్రథమం కావడంతో దీనికి చారిత్రక ప్రాధాన్యత ఏర్పడింది. భారత్-క్రొయేషియా సంబంధాలలో ఇదొక సువర్ణాధ్యాయమని విదేశీ వ్యవహారాల శాఖ అభివర్ణించింది. ఈ పర్యటన ద్వారా యూరోపియన్ యూనియన్‌లోని ముఖ్య దేశాలతో భారత్ సంబంధాలు మరింత పటిష్టం అవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇజ్రాయెల్- ఇరాన్ ఉద్రిక్తతలు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లను కుదిపేశాయి. ఇరాన్‌లోని అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడంతో ముడి చమురు ధరలు అమాంతం పెరిగాయి. కీలకమైన పశ్చిమాసియా ప్రాంతం నుంచి చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్న ఆందోళనలతో, బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర శనివారం బ్యారెల్‌కు 6 డాలర్లకు పైగా పెరిగి, ఐదు నెలల గరిష్ఠ స్థాయి 78 డాలర్లకు చేరింది. ఇరాన్ కూడా టెల్ అవీవ్‌పై దాడులకు దిగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ పరిణామాల వల్ల ఇంధన వ్యయాలు పెరిగి, రవాణా ఖర్చులు కూడా అధికమవుతాయి. ప్రపంచ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న భయాలతో అమెరికా స్టాక్ మార్కెట్లు కూడా పతనమయ్యాయి. ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ విశ్లేషకుల ప్రకారం, ఈ దాడులు సమీప భవిష్యత్తులో చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దోహదపడినప్పటికీ, చమురు ఎగుమతులపై ప్రత్యక్ష ప్రభావం పడితే తప్ప ఈ ధరల ఒత్తిడి నిలకడగా ఉండకపోవచ్చు. "గతంలో ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పరం దాడులు చేసుకున్నప్పుడు కూడా ధరలు పెరిగాయి, కానీ పరిస్థితి అదుపులోకి వచ్చి, చమురు సరఫరాపై ప్రభావం లేదని తేలగానే తగ్గాయి" అని ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ స్వల్పకాలిక చమురు విశ్లేషణ విభాగం హెడ్ రిచర్డ్ జోస్విక్ ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు. భారత్ నేరుగా ఇరాన్ నుంచి పెద్ద మొత్తంలో చమురును దిగుమతి చేసుకోకపోయినప్పటికీ, తన అవసరాల్లో దాదాపు 80 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఇరాన్, అరేబియా ద్వీపకల్పం మధ్య ఉన్న స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్, ప్రపంచ ఎల్ఎన్‌జి వాణిజ్యంలో దాదాపు 20 శాతం, గణనీయమైన ముడి చమురు ఎగుమతులకు కీలక మార్గం. ఈ మార్గంలో ఏదైనా అంతరాయం ఏర్పడితే, భారత్‌కు ప్రధాన సరఫరాదారులైన ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈల నుంచి చమురు రవాణాకు ఆటంకం కలగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇది భారత ఎగుమతులపై కూడా సమయం, వ్యయాల పరంగా ప్రభావం చూపుతుందని వారు హెచ్చరిస్తున్నారు. గతంలో ఈ కీలక మార్గాన్ని అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించిన సందర్భాలున్నాయి. అయితే, ఒపెక్ ప్లస్ దేశాలు జూలైలో ఊహించిన దానికంటే అధిక ఉత్పత్తి పెంపును ప్రకటించడంతో, ప్రాథమికంగా చమురు మార్కెట్లు బాగానే సరఫరా అవుతున్నాయని, ఇరాన్ సరఫరా కోతలను కూడా సర్దుబాటు చేయవచ్చని ఎంకే గ్లోబల్ అనే ఆర్థిక సేవల సంస్థ నివేదిక పేర్కొంది. ప్రస్తుతానికి, మార్కెట్లు అప్రమత్తంగా ఉన్నాయి.

# కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

- మొదటి పేజీ తరువాయి

ఎవరైనా దుండగులు ఉద్దేశపూర్వకంగా నిప్పుపెట్టారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యలు జరిగాయని మందిర నిర్వాహకుల్లో ఒకరైన ప్రభుదాస్ పోలీసులకు వివరించారు. ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం అని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు.

"ఆధునిక హంగులు లేకుండా అధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం. శ్రీకాకుళం జిల్లా హిరమండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేశాను. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలి. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై

జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాము. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్ళల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలి" అని పవన్ స్పష్టం చేశారు.

# జగన్ పర్యటనలో రాళ్ల దాడి...

- మొదటి పేజీ తరువాయి

ఈనెల 11వ తేదీన మాజీ జగన్ పొదిలి పర్యటనకు వచ్చినప్పుడు శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగిందని పోలీసులు గుర్తించారు. వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. జగన్ పర్యటన రోజున వైసీపీ కార్యకర్తలు బారికేడ్లను తొలగించి బలవంతంగా తోసుకుని వచ్చారని పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వాహనాలు హెలీప్యాడ్ వరకు వచ్చాయని, పట్టణంలో శాంతియుతంగా ఉన్న ఇతర పార్టీల కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు దాడికి ప్రయత్నించి చెప్పులు, రాళ్లు విసిరారని నోటీసులో పేర్కొన్నట్టు వివరించారు. ఈ దాడుల్లో పోలీసులు కూడా గాయపడ్డారని, వారి విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. పొగాకు బోర్డు కార్యాలయంలోకి కూడా కార్యకర్తలు చొరబడి బేళ్లను తొక్కి ఆస్తినష్టం చేశారని ఆరోపించారు. జరిగిన ఘటనలకు బాధ్యత వహించాల్సిన స్థాయిలో ఉన్నందున, మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యేను నోటీసు ద్వారా కోరినట్లు సీఐ వివరించారు.

**అరెస్టుల పర్వం**

మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి అరెస్టుల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, శనివారం మరో 15 మందిని అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 24కు చేరింది. మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అందుకే జగన్ అంటే నమ్మకం... బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు

- మొదటి పేజీ తరువాయి

ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న తీరుకు పొంతన లేదని ఆమె విమర్శించారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని, వాటి గురించి ప్రశ్నిస్తే నాలుక మందమని అనుకోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ రోజా ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు గారిని సూటిగా ప్రశ్నిస్తున్నా. ప్రతి విద్యార్థి తల్లికి 'తల్లికి వందనం' పథకం కింద రూ.15 వేలు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పుడు అడ్డగోలు షరతులు విధిస్తూ కొందరికే ఈ పథకాన్ని పరిమితం చేశారు. తల్లులను మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి బాబు గారూ?" అంటూ రోజా నిలదీశారు.ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాల కోసం ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో పథకాన్ని నీరుగార్చడం చంద్రబాబు ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆమె ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూనే, మరోవైపు షరతులతో వాటికి కోతలు విధిస్తున్నారనేది వాస్తవం కాదా? అని ఆమె ప్రశ్నించారు.ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకం విషయంలో కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులను పూర్తిగా అనర్హులుగా చేయడం దారుణమని రోజా అన్నారు. "గతంలో జగనన్న హయాంలో కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి తల్లికి 'అమ్మ ఒడి' పథకం ద్వారా లబ్ధి చేకూర్చాం. ఆ వివరాలు ప్రభుత్వం దగ్గర అధికారికంగా ఉన్నాయి. కానీ, ఇప్పుడు పథకాన్ని ఎగ్గొట్టే కుట్రతో యూడైస్ ప్లస్ (%ఖణ×ాజు ౢాశ్రీబం%) నుంచి కేవీ సంస్థలను కట్ చేసినట్టు తెలుస్తోంది. దీనివల్ల తాము తల్లికి వందనం పథకానికి దూరమవుతున్నామని తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు" అని రోజా తెలిపారు.పేరుకు అందరికీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతూ, మరోవైపు ఇలా లబ్ధిదారులను తగ్గించడం ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిదర్శనమని ఆమె విమర్శించారు. ఇలాంటి చర్యల వల్ల కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో ఇంకెన్ని కోతలు విధిస్తుందోననే ఆందోళన ప్రజల్లో ఉందని రోజా వ్యాఖ్యానించారు. "అందుకే జగన్ అంటే నమ్మకం, బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు" అని పేర్కొన్నారు. ఈ మేరకు రోజా ట్వీట్ చేశారు.

## రైతులను రౌడీలుగా చూపిస్తూ కేసులా?

- మొదటి పేజీ తరువాయి

హింసను సృష్టించడానికి మీరు పంపిన ఆ 40 మంది చేసిన దుశ్చర్యలపైన.. అక్కడున్న 40 వేల మంది ప్రజలు, రైతులు ప్రతిస్పందించి ఉంటే ఏం జరిగి ఉండేది?. రైతుల సమస్యలపై గొంతెత్తితే దాన్ని డైవర్ట్ చేయడానికి మీరు ఇలా చేయించడం దుర్మార్గం కాదా?.. పైగా ఉల్టా రాళ్లు మీవాళ్లు విసిరితే, మీరు ఉసిగొల్పిన మీ కార్యకర్తలు గొడవలు చేసే ప్రయత్నం చేస్తే, అన్యాయంగా రైతులపై, ప్రజలపై కేసులు పెడతారా?. ఆ కార్యక్రమానికి వచ్చిన రైతులను, ప్రజలను రౌడీలుగా అభివర్ణించడం మీ దిగజారుడుతనం కాదా చంద్రబాబు గారూ?. రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్టుగా%౯%, రైతుల సమస్యలను పట్టించుకోకుండా, తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం మీకు మాత్రమే చెల్లుతుంది" అని వైయస్ జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.

# విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదు..

అహ్మదాబాద్ లో సంభవించిన ఘోర విమాన ప్రమాదం నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంతో క్లిష్టమైన పౌర విమానయాన శాఖను నిర్వహించేందుకు రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదని, ఆయనకు తగినంత అనుభవం లేదని పాల్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ఒక సూచన చేశారు.పౌర విమానయాన శాఖ ఎంతో క్లిష్టమైనదని, దానిని నిర్వహించడానికి అపారమైన నైపుణ్యం, పరిణతి, అనుభవం అవసరమని కేఏ పాల్ అన్నారు. 37 ఏళ్ల రామ్మోహన్ నాయుడు ఉత్సాహవంతుడు, చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి అయినప్పటికీ, ఈ కీలక శాఖను నడిపించడానికి అవసరమైన సామర్థ్యం ఆయనకు ఇంకా రాలేదని పాల్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతటి సున్నితమైన, సాంకేతికంగా అత్యంత కీలకమైన శాఖ బాధ్యతల నుంచి రామ్మోహన్ నాయుడిని తప్పించాలని ఆయన ప్రధానమంత్రికి సూచించారు.

విమానయాన రంగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, దానికి తగిన అనుభవజ్ఞులను మంత్రిగా నియమించాల్సిన అవసరం ఉందని పాల్ పరోక్షంగా తెలిపారు.

### వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే

# ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

తల్లికి వందనం పథకంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే తాను ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేస్తానని, ఒకవేళ నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయగలరా? అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.'తల్లికి వందనం' పథకం కింద కేటాయించిన నిధులలో రూ.2 వేలు నారా లోకేశ్ జేబుల్లోకి వెళ్లాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై మంత్రి సవిత ఘాటుగా స్పందించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని, కానీ ప్రజలు ఇప్పటికే వారిని పక్కనపెట్టారని, ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు.

**'తల్లికి వందనం'తో తల్లుల ఖాతాల్లోకి నేరుగా నిధులు**

ఎన్డీయే ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని సవిత తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా రూ.8,745 కోట్లు జమ చేశామని, దీంతో తల్లిదండ్రులు, పిల్లలు సంతోషంగా ఉన్నారని వివరించారు.

ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు ఇస్తుండగా, అందులో రూ.2 వేలు పాఠశాల అభివృద్ధికి, మిగిలిన రూ.13 వేలు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. "ఇంట్లో ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, ఐదుగురుంటే రూ.65 వేలు అందజేశాం. ఒక కుటుంబంలోని ముగ్గురు ఆడబిడ్డలకు ఈ పథకం అందడంతో వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు" అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ కూడా ఈ పథకాన్ని అమలు చేయడం గొప్ప విషయమని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల కృషి ఎనలేనిదని ప్రశంసించారు.

గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి ఒకరికే పరిమితం చేసిందని మంత్రి సవిత ఆరోపించారు. "జగన్ గారు ఎన్నికల ముందు 'నా చెల్లెమ్మలు, నా ఆడపడుచులు, వారి బిడ్డలకు నేను మేనమామ' అని చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చాక కంసమామగా మారారు. 2022-23లో కేవలం 42 లక్షల 61 వేల మందికే రూ.5,500 కోట్లు ఇచ్చారు. మేము అదనంగా దాదాపు 25 లక్షల మందికి లబ్ధి చేకూర్చాం" అని సవిత వివరించారు.

## శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు

**ఆలయ ప్రాంగణంలో నిరంతరాయంగా కొనసాగు తున్న చలివేంద్రం**

**బిమిలి, పెన్ పవర్, జూన్ 14** :మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గా లమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకునిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో జ్యేష్ట మాసం కృష్ణ పక్షం తదియ శనివారం సందర్భంగా స్వామివారికి పూల మాలలు తులసి మాలలు, వడ మాలల తో అలంకరణ అనంతరం సింధూర అర్చన, తమలార్చన, నీరాజన మంత్ర పుష్పం మొదల గు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ, హరి స్వామి తదితరు లు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజే శారు చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయం ఆవరణలో కమిటీ ఆధ్వర్యంలో కొద్ది నెలలుగా నిరంతరాయంగా కొన సాగుతున్న చలివేంద్రంలో శనివారం మధురవాడ వాస్తవ్యులు శివశక్తి సాయి ఇంజనీ రింగ్ వారు షణ్ముఖరెడ్డి భానుమూర్తి తదితరు లు చలివేంద్రానికి సహాయ సహకారాలు అందించగా దాతలు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయం ముందు ఉన్న రోడ్డులో ప్రయాణాలు సాగిస్తున్న వాహన దారులకు, పాదచారులకు, ఆలయానికి వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ చేసి దాహార్తిని తీర్చడం జరిగింది శ్రీ దుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాస రావు సభ్యులు పిల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు, భక్తులకు, పాదచారులకు వాహనాల మీద ప్రయాణాలు సాగిస్తున్న వాహన దారులకు చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేసి వారందరి దాహార్తిని తీర్చారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## మణికంఠ వైన్స్ యాజమాన్యం పై చర్యలు.



**అనంతగిరి పెన్ పవర్ జూన్ 14.** అనంతగిరి మండలం, కాశీపట్నం వారపు సంత బయలు కేంద్రంలో మణికంఠ వైన్ షాప్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని అరకులోయ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ తెలిపారు ఆయన శనివారం అనంతగిరి పెన్ పవర్ ప్రతినిధితో చరవాణిలో మాట్లాడారు అనంతగిరి మండలం కాశీపట్నం మణికంఠ వైన్ దుకాణం పై వివిధ పత్రికల్లో ప్రచురితమైన కథనాలపై మద్యం నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులకు మద్యం సరఫరా అవుతున్నాయన్న వార్తకు అరకులోయ ఎక్సైజ్ శాఖ పోలీసులు స్పందించారు. అనంతగిరి మండలంలో అనధికారికంగా నడుపుతున్న బెల్టు షాపులను నియంత్రిస్తామని, బెల్ట్ షాపులు నడిపే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇక పైనుండి అనాధారికంగా మద్యమం పాలసీలకు మద్యం నిబంధనలకు విరుద్ధంగా మద్యం క్రయావిక్రయాలు చేసిన మణికంఠ వైన్స్ పై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. కాశీపట్నం మణికంఠ వైన్స్ పై పూర్తి విచారణ జరిపించిన అనంతరం వైన్స్ దుకాణం యాజమాన్యంపై శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు శనివారం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన నవోదయం 2.0 లో భాగంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ వారు నాటుసారాయి, అక్రమ మద్యం, గంజాయి దాడులు నిర్వహించిన ఫలితంగా నియోజకవర్గం పరిధి అనంతగిరి, దుంబ్రి గుడ మండలాల్లో 47 నాటుసారాయి కేసులు, నమోదు చేసి 45 వ్యక్తులను అదుపులో అదుపులో తీసుకున్నామన్నారు., 1087 లీటర్లు నాటుసారాయి, 14100 లీటర్లు బెల్లపు పులుపు, 2265 కేజీల నల్ల బెల్లంతో 03 ఆటోలు సీజు, మొత్తం 07 అక్రమ మద్యం కేసులు నమోదు, 07 వ్యక్తుల పై కేసు నమోదు చేస్తామన్నారు. మొత్తం 10.8 లీటర్లు ఆంధ్ర మద్యం, 15.22 లీటర్లు ఒరిస్సా మద్యం ఒక ఆటో సీజు, ఒక గంజాయి కేసు నమోదు ఒకరిని అరెస్ట్ 100 కేజీల గంజాయి ఒక ఆటోను సీజు చేసామని వారు స్పష్టం చేశారు. మద్యం నిబంధనలకు విరుద్ధంగా బెండ దుకాణాల ద్వారా మద్యం విక్రయాలు జరిగితే శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## నేటి నుంచి డిఎ జుగా అవగాహన కార్యక్రమాలు

- గ్రామస్థాయిలో కార్యక్రమం విజయవంతం కావాలి
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆకాంక్ష



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్,జూన్ 14 :** జిల్లాలో నేటి నుంచి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డిఎ జెజియుఎ) అవగాహన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా అధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 15 నుంచి 30 వరకు డిఎ జుగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గిరిజనులకు ముఖ్యంగా ఆదివాసి గిరిజనులకు కావలసిన అవసరాలను గుర్తించి ధ్రువపత్రాలను జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిఎ జుగా నిర్వహణపై సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పి.ఎం.జనమన్) , ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డి.ఎ జుగా)" కార్యక్రమాలను అమలుచేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలో సేవలు, మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని అన్నారు. గ్రామ స్థాయి / క్లస్టర్ స్థాయి శిబిరాల ద్వారా వివిధ సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో అందించే దిశగా ఈ కార్యక్రమం ఉద్దేశించబడిందని వివరించారు. ఈ రెండు కార్యక్రమాలను ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించుటకు జూన్ 15వ తేదీ నుంచి కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా వివిధ రకాల సేవలను అందించాలని ఆదేశించారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్ (పి.ఎం జే. ఏ.వై),కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, కిసాన్ క్రెడిట్ కార్డ్ (కే. సి.సి), పియం కిసాన్ (పి.ఎం కిసాన్ ) కార్డులు, జన్ ధన్ ఖాతా,పిఎం జెజెబివై, పిఎం ఎస్ బివై బీమా కవరేజ్, వృద్ధాప్య,వితంతు,దివ్యాంగ సామాజిక భద్రత పింఛన్లు, ఉపాధి హామీ, పియం విశ్వకర్మ, ముద్ర తదితర జీవనోపాధి పథకాలు, పిఎం యంవివై, ఇమ్యునైజేషన్ తదితర స్త్రీ శిశు సంక్షేమ ప్రయోజనాలు మొదలైనవి అందించడం జరుగుతుందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన పేర్కొన్నారు. పివిటిజి గృహాలు, గిరిజన గ్రామాలను గుర్తించడం, గ్రామ స్థాయి / క్లస్టర్ స్థాయి శిబిరాలను నిర్వహించడం, ఆరోగ్యం, ఆహారం, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, వ్యవసాయం, రెవెన్యూ ఇతర విభాగాల సమన్వయంతో ప్రచార కాలంలో తదితర కార్యకలాపాలు చేపట్టాలని అన్నారు. ఆధార్, ఇ – కెవైసి డాక్యుమెంటేషన్ సంబంధిత సేవల కోసం సంబంధిత విభాగాలు పనిచేస్తాయని, గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఆధార్ లో నమోదు కాని వారిని అంగన్వాడీ సిబ్బంది నమోదు చేయించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖలు జూన్ 15వ తేదీ నుంచి జరిగే అవగాహన శిబిరాల్లో వారికి ధ్రువపత్రాలను అందజేయాలని, మండల స్థాయి అధికారులు ఇందులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్లపోదోర్ ఉపాధ్యాయునికి ఘన వీడ్కోలు

- లైకోన్ మాష్టారు బదిలీ పై వెళ్ళడం బాధాకరం.
- లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 14.**మండలంలో గల మారుమూల లక్ష్మీపురం పంచాయతీ కర్లపొదోర్ జిపిఎస్ పాఠశాల నుండి బాబుసాల పంచాయతీ గున్నసెల్మ పాఠశాలకు బదిలీపై వెళుతున్న పాంగి లైకొన్ అను ఉపాధ్యాయునికి సర్పంచ్ కొర్ర త్రినాథ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు దుస్సాలువాలు కప్పి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శనివారం సర్పంచ్ కొర్రా త్రినాథ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో మొదటి పోస్టింగ్ లక్ష్మీపురం పంచాయితీకి చెందిన తమ గ్రామమైన కర్లపొదోర్ జిపిఎస్ పాఠశాలలో విధుల్లో చేరారన్నారు. విద్యార్థులను చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్య నేర్పించారని, గత ఏడాది ఏకలవ్యలో పాఠశాల ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటి నలుగురు విద్యార్థులు సీట్లు సాధించారన్నారు. ఈ ఏడాది గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలో ఆరు గురు విద్యార్థులు మెరిట్ కనబరచి సీట్లు సాధించాడానికి లైకొన్ మాష్టారు కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరుపున ఉపాధ్యాయునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బదిలీపై వెళు తున్న సన్మాన గ్రహీత పాంగి లైకోన్ మాష్టారు మాట్లాడుతూ..గ్రామంలో తాను మొదటి సారిగా పోస్టింగ్ తీసుకొనేందుకు చాలా మంది బయట వారు ఆ గ్రామంలో పని చేయడానికి చాలా కష్టమని, పని చేయలేరని భయపెట్టారు. అయితే మొదటిలో భయంగా ఉన్న ఆరు నెలలు గడిచిన తరువాత బయట వారు అనుకున్నట్లు ఏమి లేదని అన్నారు. కర్లపొదోర్ గ్రామస్తుల యొక్క సహాయ సహకారం ఏ గ్రామంలో దొరకదన్నారు. గ్రామంలో సహకారం అందించి సహకరించిన గ్రామాస్థులను రుణపడి ఉంటానని, బదిలీపై గ్రామాని విడచి వెళ్ళడం బాధగా ఉన్నప్పటికీ తప్పని పరిస్థితుల్లో బదిలీపై వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ కె గోపాల్, గ్రామస్థులు వి బాలరాజు, జయబాబు, మోస్య, సోమనాథ్, మాతృభాష విద్య వాలంటీర్ ఎం.నర్సమ్మ, వార్డు సభ్యులు కె తిలకమ్మ, చిరంజీవి, రవి, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సంచాలకులుగా డి.రమేష్ బాధ్యతల స్వీకరణ

**జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రమేష్**



**విశాఖపట్నం పెన్ పవర్ జూన్ 14 :** సమాచార పౌర సంబంధాల శాఖ విశాఖపట్నం ఉప సంచాలకులుగా డి. రమేష్ శుక్రవారం ఎఫ్.ఏ.సి. విధుల్లో బాధ్యతలు స్వీకరించారు.

ఇప్పటివరకు విజయనగరం జిల్లాలో ఏడీగా విధులు నిర్వర్తించిన ఆయన, ఇటీవల నిర్వహించిన సాధారణ బదిలీల్లో విశాఖపట్నంలోని రాష్ట్ర సమాచార కేంద్రం (ఎస్.ఐ.సి.)కి ఏడీగా హాజరై, అదే శాఖలో ఉప సంచాలకునిగా అదనపు బాధ్యతలు చేపట్టారు.

బాధ్యతలు చేపట్టిన అనంతరం శనివారం ఉదయం ఆయన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్‌లను వారి ఛాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. అనంతరం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్‌ను కూడా కలిశారు.డి. రమేష్ నియామకం పట్ల సమాచార శాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఉప సంచాలకునిగా విధులు నిర్వహించిన ఎస్.వి. రమణ అనకాపల్లి బదిలీపై వెళ్లారు.

## తల్లికి వందనం పథకం రాష్ట్రంలో ఉన్న సర్పంచుల పిల్లలు కూడా వర్తింపచేయాలి,

- ఈ విషయంపై వెంటనే పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించాలి.
- అరకు నియోజకవర్గం వైస్సార్సీపీ మహిళ అధ్యక్షురాలు మరియు హుకుంపేట పంచాయతీ సర్పంచ్ సమిడ. పూర్ణిమ..



-4లో

## గూడెం కొత్త వీధిలో స్వచ్ఛందంగా ఆక్రమణల తొలగింపు -

## -అధికారుల హెచ్చరికల నేపథ్యంలో స్పందించిన వ్యాపారులు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 14:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో అధికారులు హెచ్చరికలతో స్వచ్ఛందంగా వ్యాపారులు ఆక్రమణలు తొలగిస్తున్నారు. జిల్లాలో రహదారికి ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోవడం వల్ల కలుగుతున్న ఇబ్బందులను తొలగించేందుకు న్యాయస్థానం ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు మండల తహశీల్దార్ మండల కేంద్రంలో సర్వే నిర్వహించి ఆక్రమణ దారులకు నోటీసులు జారీ చేశారు. సోమవారం లోగా స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని లేకుంటే అధికారికంగా యంత్రాలతో తొలగిస్తామని హెచ్చరించారు. దీంతో శనివారం రోడ్డుకి ఇరువైపుల ఉన్న ఆక్రమణలు తొలగించుకుంటున్నారు. దీంతో రహదారికి ఇరువైపులా ఖాళీ ఏర్పడుతోంది. గూడెం కొత్త వీధి మండల కేంద్రంతో పాటు మండలంలో అర్వినగర్,దారకొండ వంటి ప్రధాన గ్రామాల్లోనూ సర్వే నిర్వహించి నోటీసులు జారీ చేస్తామని తహశీల్దార్ తెలిపారు.

# హైకోర్టు ఆదేశాల మేరకు 100 అడుగుల రోడ్డు విస్తరణ తక్షణమే ప్రారంభించాలి







- రోడ్డుపై బైఠాయించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులు తక్షణమే ప్రారంభించాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం 100 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణ జరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఈ మేరకు శనివారం పాడేరు పట్టణంలో ఎమ్మెల్యే మత్స్యరాస నాయకత్వంలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు, రోడ్డు ఇరువైపులా అక్రమ నిర్మాణాలను తొలగించి 50o50 అడుగుల వెడల్పుతో విస్తరించాలని అధికారులను కోరారు."గిరిజన ప్రాంత అభివృద్ధికి ఇది చాలా కీలకం. రోడ్డు విస్తరణ జరిగితే భవిష్యత్ తరాలకు ట్రాఫిక్ సమస్యలు, అత్యవసర సేవలకు ఆటంకం కలుగదు. కొన్ని రాజకీయ పార్టీలు అభివృద్ధిని అడ్డుకోవడం దురదృష్టకరం.హైకోర్టు ఆదేశాల ప్రకారం పనులు అడ్డంకులు లేకుండా సాగాలి. లేదంటే మరింత పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తాం" అని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు, కించురు సర్పంచ్ వంతాల రాంబాబు, కాడేలి సర్పంచ్ వనుగు బసవన్నదొర, మాజీ సర్పంచులు మినుముల కన్న పాత్రుడు, శరభ సూర్యనారాయణ, ఇతర నాయకులు సుబ్రమణ్యం, యువజన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సమక్షంలో యోగాసనాలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్14:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం యోగ కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన సారాధ్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యోగా వలన మనసుకు ప్రశాంతత ఉంటుందని శరీరానికి ఆరోగ్యము ఉంటుందని తెలిపారు. యోగ అనేది శరీర మనసు మరియు ఆత్మ మధ్య సమతూల్యతను సాధించేందుకు ఉపయోగించే ప్రాచీన భారతీయ సాధన పద్ధతి అని తెలిపారు. యోగాసనాలు శరీరాన్ని బలంగా మరియు స్థిరంగా మారుస్తాయి. సురక్షితంగా వ్యాయామం చేయటం వల్ల కండరాల సడలింపు జరుగుతుంది. శ్వాసక్రియ మెరుగుపడుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది.రక్తప్రసరణ మెరుగవుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. మనోధైర్యం మానసిక స్థిరత్వం ధ్యానం మరియు ప్రాణాయామం మానసిక ప్రశాంతతను తీసుకువస్తాయి.ఆత్మ నియంత్రణను అభివృద్ధి చేస్తుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక గంట యోగా చేయడానికి ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ విజయ శేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెల్ఫేర్ అసిస్టెంట్ పాత్రుడు, మహిళా పోలీస్ భారతి, వెటర్నరీ అసిస్టెంట్ బేరా బాలయ్య, సచివాలయం ఏఎన్ఎం, ఆశ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకం రాష్ట్రంలో ఉన్న సర్పంచుల పిల్లలు కూడా వర్తింపచేయాలి,

**హుకుంపేట పెన్ పవర్ జూన్14** రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం పథకం. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా. దానిలో.రాష్ట్రవ్యాప్తంగా 13325 గ్రామపంచాయతీలో సర్పంచులు ఉంటే వారి పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింపు కాలేదు,అని సమ్మెడ పూర్ణిమ. అన్నారు రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం పథకం అనేక నిబంధనల పేరుతో అర్హులైన వారికి కూడా అందటం లేదు. అని ఆమె ఆగ్రహం ధ్వజమెత్తారు. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ ప్రధమ పౌరులైన సర్పంచుల పిల్లలకు. రావడం లేదు, సర్పంచులు.ప్రభుత్వ ఉద్యోగులని అంటూ. వారికి పథకాలు. అందించకపోవడం. దారుణమని ఆమె అన్నారు, రాష్ట్రంలో ఉన్న సర్పంచ్లలో ఎక్కువ మంది ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వారే సర్పంచులుగా వున్నారు అని వారు దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారే,అని అమ్మే ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులకు గౌరవ వేతనం నెలకి 3000 ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులని చెప్పడం చాలా దారుణం,అని ఆమె బాధను వ్యక్తం చేశారు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ,పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే స్పందించి తల్లికి వందనం రాష్ట్రంలో ఉన్న సర్పంచుల పిల్లలకు వర్తింప చేసేలా నిర్ణయం తీసుకోవాలని ఆమె అన్నారు.. తల్లికి వందనం పథకం రాష్ట్రంలో ఉన్న సర్పంచ్ల పిల్లలకు వర్తింప చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వితంతువులకు పెన్షన్ మంజూరు చేయాలి...!

మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజు అభ్యర్థన



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 14:** వితంతువులకు పెన్షన్ మంజూరు చేయాలని మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజు కోరారు. భర్త చనిపోయిన వెంటనే భార్యకు పెన్షన్( స్పౌజ్ ) మంజూరు చేయడం శుభ పరిణామమే అని ఆయన అన్నారు. అయితే గత 4 సంవత్సరాల క్రితం భర్తలు చనిపోయి వితంతువులుగా మండలంలో కొంతమంది ఉన్నారని వారికి వెంటనే వితంతువు పెన్షన్ మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం వితంతు పెన్షన్ల కొరకు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఇలా జరిగితే వితంతు పెన్షన్ దారులు కూటమి ప్రభుత్వంపై మండిపడుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వితంతు పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని శివరామరాజు కోరారు.

# ముస్లిం బాలుడి ఫీజుకోసం వాసుపల్లి రూ. 5000 సాయం



- వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో 1,70,467 మందికి అ%జీ%మ్మవడి వచ్చింది
- తల్లికి వందనం లక్షకు పైగా అనర్హులు చేశారు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 14 :**లిఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద రూ. 15000 ఇస్తామని కూటమి నేతల హామీ ఇచ్చి లక్షమంది పైగా అనర్హులు చేసి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ విమర్శించారు. ఆసీలమెట్ట కార్యాలయంలో 39 వ వార్డు పోస్ట్ ఆఫీస్ ప్రాంతానికి చెందిన రెహానా భాష (12) స్కూల్ ఫీజుకి వాసుపల్లి గణేష్ కుమార్ 5000 ఆర్థిక సాయం చేశారు,ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది తర్వాత తల్లికి వందనం పథకం హడావిడిగా ప్రారంభించి లబ్ధిదారుల సంఖ్యలో భారీ కోత విధించారన్నారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో 1,70,467 మందికి అమ్మవడి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో మూడు లక్షల నుండి మూడున్నర లక్షలు మంది విద్యార్థులు లబ్ధి చేరుతుందని భావించారు. కానీ 12000 జీతాలు దాటిన వారికి, 300 యూనిట్లు కరెంట్ బిల్లులు, ఆస్తులు లేని వారికి ఆస్తులు ఉన్నట్లుగా చూపించే అర్హులైనవారిని లక్ష మంది పైగా విద్యార్థులకు తల్లికి వందనంలో కోత విధించారన్నారు. పేదల గుండెచప్పుడు తెలిసిన జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలు నేరుగా ప్రజల ఖాతాల్లో అర్హులందరికీ చేర్చిన ఘనత వైయస్ఆర్సీపీ దేనన్నారు. కానీ 40 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు ఇచ్చిన పథకాలు అమలు చేయలేక, మభ్యపెడుతూ అర్హులైన పేదవాడి ఉసురు పోసుకుంటున్నాడని అన్నారు. ఎంతోమంది పిల్లలు బడి ఫీజులు అమ్మ ఒడి ద్వారా వస్తాయని ఎదురుచూసిన వారికి కూటమి ప్రభుత్వం నిరాశ మిగిల్చిందన్నారు. ఈ చేతకాని ప్రభుత్వ విధానాల వలన సంక్షేమం నోచుకోని పేద ప్రజలు మళ్లీ వారి పిల్లల్ని స్కూలు మానిపించే పరిస్థితులు తీసుకొస్తున్నారని మండిపడ్డారు. పేదవాళ్ళకి నాణ్యమైన విద్య అందించేందుకు కార్పొరేటర్ స్థాయిలో స్కూల్లో అభివృద్ధి చేసిన ఘనత జగన్మోహన్రెడ్డికి దక్కుతుందన్నారు. నాడు జగనన్న బడి పిల్లలకు అమ్మ ఒడి, కళాశాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్లు అందజేసి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడా రు. కానీ నేడు కూటమి ప్రభుత్వం మళ్లీ ఆంధ్రప్రదేశ్ పాలనను అంధకారంలోకి నెట్టే ప్రయత్నాలు చేస్తోందన్నారు. సంవత్సరంలోనే విసుగు చెందిన ప్రజలు మళ్లీ జగనన్న సుపరిపా లనను కోరుకుంటున్నారని వాసుపల్లి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 39 వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, సౌత్ బూతు కమిటీ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్,30వ వార్డ్ అధ్యక్షుడు దశమం తలు మాణిక్యాలరావు , 38 వ వార్డ్ సన్యాసి రావు, సౌత్ యూత్ అధ్యక్షుడు తాడి రవితేజ, వేణు, సత్య, వెంకటి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధి నిధులను "తల్లికి వందనం"కు దారి మళ్లించడం రాజ్యాంగ విరుద్ధం

- రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 14:**గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం "తల్లికి వందనం" పథకానికి దారి మళ్లించడం విడ్డూరమని, దీన్ని తీవ్రంగా తప్పు పడుతున్నామని రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యుడు కుందేరి రామకృష్ణ అన్నారు.ఈ చర్యను దుర్మార్గమైన ప్రక్రియగా విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ. 446.49 కోట్ల నిధులను గ్రామ పంచాయతీల ఖాతాలోకి తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు."ఈ నిధులు గ్రామాల్లో త్రాగునీరు, శానిటేషన్, సీసీ రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కోసం ఉపయోగించాల్సినవి. కానీ వాటిని ఎన్నికల హామీల కోసం వాడటం గ్రామ అభివృద్ధికి నష్టం కలిగిస్తోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు."దేశానికి గ్రామాలే పునాదులు. అలాంటి గ్రామాల అభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులను వేరే పథకాలకీ దారి మళ్లించడం రాజ్యాంగ విరుద్ధం, ప్రజావ్యతిరేకం. ఇలాంటి చర్యలు కొనసాగితే ఈ కూటమి ప్రభుత్వం ప్రజల నుంచి భారీ మూల్యం చెల్లించక తప్పదు," అని ఆయన హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 14 :**భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టి 11 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు పనులను ప్రజలకు వివరించాలని బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్ పేర్కొన్నారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు అధ్యక్షతన కృష్ణదేవిపేట అల్లూరి పార్కులో పార్టీ కొయ్యూరు మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ... ప్రధానిగా రెండు పర్యాయాలు పూర్తి కాలం పని చేసి మూడో పర్యాయం సైతం ప్రధానిగా ఎంపికై 11 ఏళ్లు నిర్విరామంగా సుపరిపాలన అందజేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ కే దక్కుతుందన్నారు. ఈ 11 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయి నుండే ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ నేతలు కార్యకర్తలపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ఈనెల 21న విశాఖ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్టర్ చేయించుకున్న కార్యకర్తలు నేతలు విశాఖకు తరలి వెళ్లాలని, అలాగే మిగిలిన వారంతా ఆయా గ్రామాలు ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాడేరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ మంగతల్లి, పార్టీ జిల్లా నేత మేడిబోయిన చక్రరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సన్యాసిరావు, మండల మహిళా అధ్యక్షురాలు అచ్యుతవాణి, ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ జిల్లా నేత గాలి దేముడు, మండల కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు మల్లేష్ చిన్నిరాజు అన్నపూర్ణ సత్యవతి శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితర పలువురు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు సకాలంలో చెల్లించాలి

గూడెం కొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 14:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న లబ్ధిదారులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని గూడెం కొత్త వీధి మండల ఎంపీపీ బోయినకుమారి డిమాండ్ చేశారు.ఆమె శనివారం మొండిగడ్డ పంచాయతీ మొండికోట గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న వారితో కలిసి మాట్లాడారు. వారితో కలిసి పని చేశారు. పనులు చేస్తున్నాము కానీ వేతనాలు పడటం లేదని జాబ్ కార్డుదారులు ఆమెకు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలో ఉపాధి హామీ పథకం పనులు చేసిన కార్డుదారులకు రెండు నెలలు గడుస్తున్న కొంతమందికి వేతనాలు పడటం లేదని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న లబ్ధిదారులకు సకాలంలో వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# ద్విచక్ర వాహన ప్రమాదం- వ్యక్తికి తీవ్రగాయాలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లకవరపుపేట వద్ద శనివారం ద్విచక్ర వాహన ప్రమాదం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా గణపవరం కి చెందిన త్రిమూర్తులు లకవరపు పేట నుంచి ద్విచక్ర వాహనంపై వస్తూ ఉండగా కోడిసింగి గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు.ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. కాగా స్థానికులు 108 కు ఫోన్ చేసి ఏరియా ఆసుపత్రికి తరలించారు.కోడిసింగిలో బంధువుల ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు.



# యోగాంధ్రలో సంస్థల నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు, విద్యా సంస్థల్లోని విద్యార్థులు భాగస్వాములు కావాలి






- యోగపై సమాచారం ఇచ్చేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 14** :అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన నగరంలో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి పాల్గొనే యోగా కార్యక్ర మంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయా సంస్థల నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు, విద్యా సంస్థల్లోని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నగరంలోని కేంద్ర ప్రభు త్వ, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో యోగాం ధ్ర కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తమ సంస్థల తరపున యోగా దినోత్సవంలో ఎందరు, ఏయే ప్రదేశాల్లో పాల్గొంటారనే సమా చారాన్ని జిల్లా యంత్రాంగానికి అందజేయాలని కోరారు. అన్ని కేంద్ర సంస్థలు, పరిశ్రమలు తమ పరిధిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. తమ సంస్థల ఆవరణల్లో అందుబాటులో ఉన్న ప్రదేశాల్లో యోగ దినోత్సవం నిర్వహిస్తున్నామని పోర్టు ట్రస్టు, స్టీల్ ప్లాంటు, హెచ్.పి.సి.ఎల్., కోరమాం డల్, దివీస్, ఐ.ఐ.ఎం. రైల్వే ప్రతినిధులు తెలిపారు. యోగా దినోత్సవంలో పాల్గొనే వారందరికీ టీ షర్టులు, మేట్‌లు జిల్లా యంత్రాం గం తరపున అందజేస్తామని కలెక్టర్ చెప్పారు. యోగ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి మరుగుదొడ్లు అందుబాటులో వుండేం దుకు వీలుగా బీచ్ రోడ్డులో వున్న రెస్టారెంట్‌లు, హెూటళ్ల యాజమాన్యాలతో మాట్లాడి ఆరోజుకు ప్రజలు వినియోగించేందుకు అనుమతించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వాణిజ్య పన్నులు, ఆహార భద్రత శాఖల అధికారులను ఆదేశించారు.యోగ కార్యక్రమంలో పాల్గొనదల చిన వారికి అవసరమైన సమచారం అందజేసేం దుకు సాగరిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, దీనిపై సమాచారం కోసం ఈ హెల్ప్ డెస్క్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చున్నారు. 0891-2942015, 2942040, 2942044, 2942055 ల్యాండ్ లైన్ నెంబర్లకు ఫోన్ చేస్తే సమాచారం అందజేస్తారని పేర్కొన్నారు.

## జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అరుకు ఎంపీ డాక్టర్ గుమ్మతనూజారాణి



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 14:**అరుకు లోకసభ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజరాణి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్ సి ఎస్ టీ) చైర్మన్ అంటార్ సింగ్ ఆర్యను న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి, ఆదివాసీ గిరిజన ప్రాంతాలలో ఎదురవుతున్న కీలక సమస్యలను వివరంగా విన్నవించారు.ఈ సందర్భంగా ఆమె, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న దాడులు, హింసాత్మక ఘటనలు, మౌలిక సదుపాయాల అభావం (రవాణా, విద్య, వైద్యం వంటి రంగాల్లో), ఉపాధి అవకాశాల కొరత వంటి సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేగాక, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వ పరంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ మేరకు ఆమె నివేదిక సమర్పిస్తూ, కేంద్రం స్థాయిలో పటిష్ట నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతులను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంటార్ సింగ్ ఆర్య హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మద్దెల గురుమూర్తి కూడా పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా చోడవరం లో రక్తదాన శిబిరం విజయవంతం




**చోడవరం పెన్ పవర్ జూన్ 14,**ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాక్ ఫ్రెండ్స్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా సకురు కొటేశ్వరరావు తను 13వ సారి రక్తదానం చేశారు, ఇది ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. రక్తదానం చేయడం ద్వారా మనం ఒకరి ప్రాణాలను రక్షించగలము. అందరూ ముందుకొచ్చి రక్తదానం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.

ఈ శిబిరంలో 50 మంది రక్తదాతలు పాల్గొన్నారు. వారందరికీ ధృవపత్రాలను అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాక్ ఫ్రెండ్స్ సభ్యుల – నరేంద్ర, షణ్ముఖ, నాయుడు, చక్రీ, మధు, మూర్తి, సాయి కృషిని నిర్వాహకులు అభినందించారు

## లారీ ఢీ కొని స్పాట్ లో రెండు పాడి గేదెలు మృతి.





**లక్ష 30 వేలు నష్టపరిహారం చెల్లింపు.**

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 14:**ప్రమదశాత్తు హైవే రోడ్డు లో చోటుచేసుకున్న దుర్ఘటనలో రోడ్డు పై వెళుతున్న రెండు పాడి గెదేలను లారీ ఢీ కొనటంతో అక్కడక్కడే రెండు పాడి గేదెలు మృతి చెందాయి.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్ హెచ్ 516హై వే రోడ్డు నిర్మాణంలో పనిచేస్తున్న ఒక వాటర్ ట్యాంకర్ కొయ్యూరు మండలం కాట్రగడ్డ సమీపంలో హై వే రోడ్డు పై రెండు పాడి గేదెలు వెళుతుండగా వాటిని వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టంది. దీంతో ఆ గేదెలు అదే రోడ్డులో స్పాట్ లోనే మృతి చెందాయి. దీంతో ఇదే రోడ్డు లో వెళుతున్న పలువురు చూసిన ఈ సంఘటన పై హై వే రోడ్డు లో పనిచేస్తున్న వాహనదారులకు తెలపగా తమకెమి తెలియదని చెప్పటంతో పాడి గేదెల యాజమాని వెలుసురి రామారావు గ్రామస్తులతో చర్చించి గెదేలు మృతి చెందటానికి గల ఆచూకీ కోసం వెతుకుతున్న క్రమంలో హై వే రోడ్డు లో పనిచేస్తున్న ఒక లారీనీ మరో లారి లాక్కొని వెళుతున్న నేపథ్యంలో భాదితులు ఆయా లారీని లాక్కొనే కారణాలను తెలుసుకున్నారు. దీనిలో ఒక లారీకి ఎదుర పార్ట్ దెబ్బతిని ఉండగా అనుమానించిన కాట్రగడ్డ, నడింపాలెం గ్రామాల గిరిజనులు వాటిని నిలిపేశారు. దీంతో దెబ్బ తిన్న లారీకి మృతి చెందిన గేదే తల వెంట్రుకలు గుచ్చుకుని ఉండటం, యాకిస్నెంట్ అయిన ప్రదేశంలో లారీకి చెందిన ఎదుట మటగర్ర్ పడిఉండటంతో హై వే లారి ఢీ కొట్టడతోనే రెండు గేదెలు మృతి చెందినట్టు గుర్తించిన అనవాలతో ధ్రువీకరించారు. భాదితుడు ఎలుసూరి రామారావు చెందిన 2, గేదెలు రెండు లక్షల విలువ ఉంటుందని ,ఆ అమౌంట్ పూర్తిగా చెల్లిస్తేనే లారీలను వదులుతామని లేనిపక్షంలో కేసు పెడతానని తెలపటంతో గ్రామస్తులతో చర్చల అనంతరం లారీ యాజమాని 1.30 లక్షల రూపాయిలు రెండు గేదెలకు నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకరించారు . దీంతో సమస్య పరిష్కారం అయినట్టు నదింపాలెం గ్రామస్తులు, భదితుడు రామారావు తెలిపారు.

## రింతాడ గ్రామంలో విద్యుత్ సమస్యకు ముగింపు - స్పందించిన లైన్మెన్‌లకు గ్రామస్తుల కృతజ్ఞతలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ గ్రామంలో గత ఐదు రోజులుగా ఒక ఫేస్‌కు కరెంట్ లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళలలో చీకట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను గ్రామస్థులు లైన్మెన్‌కి తెలియజేసినప్పటికీ, విద్యుత్ ఫీజు పడిపోవడంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయి.గ్రామంలో విద్యుత్ అంతరాయం ఒక వారం పాటు కొనసాగుతున్న విషయాన్ని గమనించిన ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, వెంటనే స్పందించి లైన్మెన్ నారాయణమూర్తి కి ఫోన్ ద్వారా సమస్యను వివరించారు.వెంటనే స్పందించిన నారాయణమూర్తి శనివారం ఉదయం 10 గంటలకు సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని, అవసరమైన మరమ్మతులు పూర్తి చేశారు.ఈ మరమ్మతుల పనిలో లైన్మెన్ రామకృష్ణ, హెల్పర్ లైన్మెన్ నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. దీంతో గ్రామం మరోసారి వెలుగులోకి వచ్చి, ప్రజల్లో ఆనందం నెలకొంది.ఈ సందర్భంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుని ఇబ్బందిని పరిష్కరించిన విద్యుత్ శాఖ సిబ్బందికి ు ముఖ్యంగా నారాయణమూర్తి, రామకృష్ణ, నాగేశ్వరరావు, ప్రసాద్ లకు గ్రామస్తులు మరియు ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు

## కొండ శిఖర గిరిజనులకు తీరని కష్టాలు.

సొంతంగా రోడ్డును నిర్మించుకుంటున్న వల్లాడ గ్రామస్తులు.



**గుమ్మలక్ష్మీపురం జూన్ 14. పెన్ పవర్.** మండలంలో గల లోముట రాయగడజము పంచాయతీ.వల్లాడ గ్రామ ప్రజల కష్టాలు నేటి నుండి ఇప్పటివరకు సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా వల్లాడ గ్రామ ప్రజలు మీడియాతో మాట్లాడుతూ. మా గ్రామానికి గత2021 లో పంచాయతీరాజ్ ద్వారా కోటి 80 లక్షల రూపాయలతో రోడ్డును ప్రారంభించారు ఆ రోడ్డు సక్రమంగా పూర్తవ్వకముందే నిలిపివేశారు ఏ కారణం చేత రోడ్డును ఆపేశారు అనేది మా గ్రామస్తులు ఎవరికీ తెలియదు. అంతేకాక మధ్యలోనే నిలిపివేయడం వలన వర్షకాలం వచ్చేసరికి నడవడానికి సరైనా రహదారి లేక. జ్వరం వచ్చిన గర్భిణీలను హాస్పటల్ కు తరలించాలన్న డోలీమోతల్లో ఏరియా హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళవలసి వస్తుంది ఆ సందర్భంలో ఒక్కొక్కసారి ప్రాణాప్య కూడా జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అని. వల్లాడ గ్రామస్తులు కన్నీరు మున్నీరై ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకులు తెచ్చుకునేందుకు రేషన్ బియ్యం తెచ్చుకునేందుకు రోడ్డు ఇబ్బందిగా ఉండడంతో మా గ్రామస్తులమందరము సొంతగా గుంతలను పూడ్చే కార్యక్రమం గత మూడు రోజులుగా చేస్తున్నామని. అన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం మా గిరిజనులపై దృష్టి పెట్టి మా కష్టాన్ని గుర్తించి రోడ్డుని పూర్తి చేస్తారని గ్రామస్తులందరము సంబంధిత అధికారులకు ప్రభుత్వానికి కోరుకుంటున్నాం అని గ్రామస్తులు వాపోయారు.

## ఎమ్మెల్యే గారు.... మీ ద్వంద వైఖరి ఏంటి సారూ...!

- భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 14:** ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ విషయంలో మీ పార్టీ ద్వంద వైఖరి ఏమీటంటూ?పాడేరు వైసీపీ ఎమ్మెల్యే విశ్వేశ్వరాజును ఉద్దేశించి భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రశ్నించారు.ఆర్ అండ్ బి రోడ్డు అక్రమ నిర్మాణాలను తొలగించి,విస్తరణ చేయాలని ఎమ్మెల్యే ప్రకటన సంతోషకరమే, కానీ ఆర్ అండ్ బి రోడ్డు స్థలాలపై అక్రమ నిర్మాణాలు చేస్తే,వాటిని తొలిగించాలని హై కోర్టు ఆదేశిస్తే, వైసీపీకి చెందిన జెడ్పీటీసీ, ఎంపీపీ,వైస్ ఎంపీపీ,ఎంపీటీసీ,సర్పంచ్ లు రోడ్డు ప్రక్కన అక్రమ నిర్మాణాలు తొలగిస్తే ఏజెన్సీ శవాల గుట్టగా,స్మశానంలాగా మారి పోతుందని తెగ గగ్గోలు పెడుతున్నారన్నారు. కొందరు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారన్నారు. విశ్వేశ్వరరాజు వైసిపీకి చెందిన ఎమ్మెల్యేనే కాకుండా,పార్టీ జిల్లా అధ్యక్షుడుగా పార్టీకి చెందినవారిని ఎందుకు నిరోధించడం లేదన్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి వర్తక సంఘం వారితో కలసి అక్రమ నిర్మాణాలన్నీ సక్రమమే అంటూ జిల్లా కలెక్టర్ మీద ఒత్తిడి తేవడం తెలిసిన విషయమేనని, కేవలం ఆమెకు వ్యతిరేకంగానే మాత్రమే ఎమ్మెల్యే ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ విషయంలో హైకోర్టు ఆదేశాలను పాటించాలంటున్నారా? అనే సందేహం కలుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు .ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ విషయంలో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన పెద్ద,పెద్ద నాయకులు మాట్లాడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని, ఎన్నికల సమయంలో ఎంతో మంది నాయకులు ప్రజల పక్షాన ఉంటామని, ఇప్పుడు మొహం చాటేసారని ఆయన ఎద్దేవా చేసారు.

## ఎంతో బాధ్యత తీసుకొని యోగడే విజయ వంతం చేయాలి







**భిమిలి,పెన్ పవర్, జూన్ 14** :మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తేదీ 21న యోగడే సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో తేదీ 21న జరగవలసిన కార్యక్ర మానికి మన భీమిలి నియోజకవర్గం మాజీ మంత్రి శాసనసభ్యులు గంటా శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మధుర వాడ జోన్ 2 ఆరో వార్డు పిఎం పాలెం లో ఆరో వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాసరావు45,46, 48,49 సచివాలయం సిబ్బందితో మాట్లాడుతూ యోగ డే కార్యక్ర మాన్ని జీవీఎంసీ అధికారులు సచివాలయం సిబ్బంది ఆర్పీలు అందరూ ఎంతో బాధ్యతుని తీసుకొని దీన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు కూటమి ప్రభుత్వం ఏ విధమైన ఆదేశా లిచ్చిన దాన్ని సీరియస్ గా తీసుకొని పనిచే యాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ పార్ల మెంటు తెలుగు యువత అధ్యక్షులు గరే గురునాథ్ ఆరో వార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్య నారాయణ వర్మ జీవో పాపారావు సచివాలయం సిబ్బంది హను మంతరావు, కిరణ్,సునీల్,రమేష్,లక్షణ, రమే ష్,ఆర్ పి లు ఉదయ లక్ష్మి,కవిత,రూప తదిత రులు ఈ కార్యక్రమం పాల్గొని జయ ప్రదం చేయడం జరిగింది

# శ్రీ సీతారాముల దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

భక్తుల ఉత్సాహం, కమిటీ సమన్వయంతో కళ్యాణ మహోత్సవం





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 14:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం దారకొండ కాలనీలో గల శ్రీ సీతారాముల దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెల్లవారు జామున స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం కన్నుల పండుగగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు మాట్లాడుతూ, శ్రీసీతారాముల దేవాలయం నిర్మాణం ఎన్నో ఏళ్ల కోరికగా ఉండేదని, 2021లో సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా ఆ కల నెరవేరిందని చెప్పారు. ఈ దేవాలయం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందిందని, 2021 నుంచి 2023 వరకు నిర్మాణం జరగగా, 2023లో సీతారామ లక్ష్మణ సమేత హనుమంతుని విగ్రహాల ప్రతిష్టతో దేవాలయ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. సమరత సేవా ఫౌండేషన్ అల్లూరి జిల్లా కన్వీనర్ గొర్లె గణేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర జోన్ పెద్దలతో మాట్లాడి దేవాలయానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. గ్రామస్తులు అందరూ పరస్పరం సహకరించుకుంటూ అంగరంగ వైభవంగా దేవాలయం నిర్మాణం చేపట్టుకున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ కొర్రా రాము, మండల ధర్మ ప్రచారక్ వీరముష్టి వీరాస్వామి, ఆలయ కమిటీ ఛైర్మన్ సుంకరి ప్రసాద్, కార్యదర్శి శెట్టి రూప, సభ్యులు గడుతూరి రాములమ్మ, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చకుడు సాగిన భూపతి పూజా కార్యక్రమాలు నిర్వహించగా, బాలవికాస్ మాతాజీ తగ్గి వసంత దేవి శుభాకాంక్షలు తెలిపారు.చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య దర్శనం పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.భవిష్యత్తులో ప్రతి వారం భజనలు, ప్రతి నెల ఏకాదశికి నగర సంకీర్తన, పౌర్ణమికి సామూహిక హారతులు, రెండో శనివారంనాడు సత్సంగం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ప్రతి ఏడాది దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని తెలిపారు.

# యోగాంధ్రను సమష్టి కృషితో విజయవంతం

- యోగాంధ్రతో విశాఖ ప్రతిష్ట విశ్వవ్యాపితం
- భీమిలి ఎమ్మెల్యే గంటా





**బిమిలి, పెన్ పవర్, జూన్ 14** :యోగాంధ్రను విజయవంతం చేయడం ద్వారా విశాఖ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జూన్ 21 న జరగనున్న యోగాంధ్ర నిర్వహణ ఏర్పాట్లపై పీఎం పాలెం వి - కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో విశాఖ పేరు నమోదు కానున్న నేపథ్యంలో యోగాంధ్ర నిర్వహణను సవాల్ గా తీసుకోవా లన్నారు. హుద్ హుద్ తుపాను తీవ్రత నుంచి విశాఖ ప్రజలు వేగంగా కోలుకున్న తీరు ప్రధాని మోదీని ఆశ్చర్యపరిచిందని.. ఇక్కడి ప్రజల అంకితభావం, క్రమశిక్షణ పట్ల ఆకర్షితులై యోగాంధ్రకు విశాఖను ఎంపిక చేశారని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకమైన యోగాంధ్రను సమష్టి కృషితో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమం గురించి తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారంటే యోగాంధ్ర ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవచ్చని తెలిపారు. మండల, సచివాలయాల స్థాయిలో సన్నాహక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. 15 కిలో మీటర్ల భీమిలి బీచ్ వెంబడి యోగా జరుగుతుందన్నారు. విశాఖ సహా శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల నుంచి వచ్చే వాహనాలకు బోయపాలెం, మారికవలస, ఎండాడ దగ్గర పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని అధికారులు చెప్పారు. జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, ఆర్డీఓ కె సంగీత్ మాథుర్, యూసీడీ పీడీ సత్యవాణి, కె. జ్ఞానవే ణి, హౌసింగ్ పీడీ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం వేడుకలు..







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 14:** ప్రపంచ రక్త దాతల దినోత్సవం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవిఎస్ లోకేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు.అనంతరం కార్ల్ లాండ్ స్టినార్ చిత్రపటానికి కమిటీ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారుఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఎస్ గంగరాజు ప్రపంచ రక్త దాతల దినోత్సవం గూర్చి వివరించారు.ఆస్ట్రేలియా దేశానికి చెందిన కార్ల్ లాండ్ స్టినార్ 1901 లో మొట్టమొదటిసారిగా మానవ రక్తాన్ని వర్గీకరించి నోబుల్ విజేతగా నిలిచారని అన్నారు. ఆయన జయంతి నాడు జూన్ 14న ప్రపంచ రక్త దాతల దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.ఆయన స్ఫూర్తితో అవగాహన కలిగి ప్రజలందరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆపదలో ఉన్న ప్రాణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీని అభివృద్ధి చేసేందుకు సొసైటీ సభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రజలందరూ సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇంచార్జి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అభిషేక్ గౌడ్ పిలుపుమేరకు సొసైటీ కార్యవర్గం నిరంతరం సేవలందిస్తుందని అన్నారు. ఉద్యోగులు వ్యాపారులు ప్రజా సంఘాలు యువతి యువకులు స్వచ్ఛందంగా సేవలందించేందుకు తమ వంతు సహకారం అందించాలని అన్నారు.నేటి రక్తదాన శిబిరానికి పది యూనిట్లు రక్తాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు.పోలీస్ శాఖ ఉపాధ్యాయ శాఖ ఉద్యోగులు రక్తదానం చేశారని వారికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. అధిక సార్లు రక్తదానం చేసిన ఓ సుమన్ 17వ సారి సంతోష్ 27వ సారి రక్తదానం చేశారని వారికి ప్రశంసా పత్రం మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు,ప్రధాన కార్యదర్శి జి.గౌరీ శంకర్, కోశాధికారి పి సూర్యారావు, వి జయలక్ష్మి, టి ప్రసాద్ నాయుడు, రవి, జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ డాక్టర్ రాఘవేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశ్వమంతా యోగాతో ఆరోగ్యం' నినాదంతో యోగాంధ్ర 2025కు విస్తృత ప్రచారం






- విశాఖపట్నం లో ఆర్ట్ అఫ్ లివింగ్ ,డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యం లో యోగాంధ్ర క్యాంపెయిన్
- యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి. ఒత్తిడి లేని జీవితం యోగ తో సాధ్యం .

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 14** :విశాఖపట్నం వేదికగా 'విశ్వమంతా యోగాతో ఆరోగ్యం' నినాదంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత భారీగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. యోగాంధ్ర 2025కు విస్తృత ప్రచారం కల్పించడం, భారీ సంఖ్యలో ప్రజలను భాగస్వాములు చేసేందుకు నెల రోజుల కార్యాచరణ ప్రభుత్వం రూపొందించింది. ఇందులో భాగంగా ఈరోజు విశాఖ ఆర్ కె బీచ్ లో ఆర్ట్ అఫ్ లివింగ్ వారు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ క్యాంపెయిన్లో విశాఖ ఈస్ట్ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ%" % 'యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరపాలన్న ప్రధాని మోడీ ప్రతిపాదనను 177 దేశాలు ఆమోదించాయి. యోగా వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలప విస్తృతంగా అవగాహన కల్పిస్తాం. జూన్ 21న వైజాగ్ నగరంలో 5 లక్షల మందితో యోగా కార్యక్రమంలో ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు పాల్గొంటారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా ద్వారా ప్రయోజనాలు పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది' అని అన్నారు.

ఆర్ట్ అఫ్ లివింగ్ అపెక్స్ సభ్యురాలు యార్లగడ్డ గీతాశ్రీకాంత్ మాట్లాడుతూ పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఐదు లక్షల మంది తో విశాఖ వేదికగా జరగనున్న యోగా కార్యక్రమం లో ఉత్తరాంధ్ర ప్రసజలం దరు పాల్గొని గిన్నీస్ రికార్డు సాధించాలని పిలుపునిచ్చారు . రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ మరియు ఆర్ట్ అఫ్ లివింగ్ అపెక్స్ మెంబెర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ నిరంతర యోగా సాధన ప్రతి వర్డ్ స్థాయి లో జరిగే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు .శ్రీ శ్రీ యోగ స్టేట్ కోఆర్డినేటర్ రాణి ఆధ్వర్యంలో ఆర్ట్ అఫ్ లివింగ్ సభ్యులు , స్పోర్ట్స్ స్టూడెంట్స్ , యోగ టీచర్స్ సూర్య నమస్కారాలు , కామన్ యోగ ప్రోటోకాల్ ఆసనాలు చేశారు .

ఈ కార్యక్రమం లో , ఆయుష్ ఆర్ డి డి ఝాన్సీ , డి స్ డి ఒ జూన్ , నోడల్ ఆఫీసర్ శైలజ యోగ ఆచార్య రవి కిశోర్ , శంకర్నారా యణ , శారదవల్లి తదితరులు పాల్గొన్నారు .




# జున్నుల గ్రామంలో పిడుగుపాటుకు ఐదు గొర్రెలు, ఎద్దు మృతి.





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 14:-** చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ జున్నుల గ్రామంలో ఉరుముల, మెరుపులతో కూడిన భారీ వర్షం కారణంగా పిడుగుపాటుతో ఐదు గొర్రెలు, ఒక దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. శుక్రవారం మేత కోసం తీసుకెళ్లిన పశువులు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి గురయ్యాయి. ఈ సమయంలో పిడుగు పడటంతో గ్రామానికి చెందిన గిరిజన రైతు రాజారావుకు చెందిన ఐదు గొర్రెలు, ఒక దుక్కిటెద్దు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనపై బాధితుడు రాజారావు స్పందిస్తూ, ఈ మృతితో తనకు సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లింది. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని కోరుతున్నాను" అని వేదన వ్యక్తం చేశారు. జున్నుల గ్రామస్తులు పెద్దఎత్తున సంఘటనా స్థలానికి చేరుకొని పశువుల మృతదేహాలను పరిశీలించారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులకు ఉచిత సిల్వర్ మొక్కల పంపిణీ

- పీఎన్‌పీ ఆగ్రో ఫారెస్ట్రీ సంస్థ పంపిణీ



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 14:-** చింతపల్లి మండలంలో పీఎన్‌పీ ఆగ్రో ఫారెస్ట్రీ సంస్థ రైతులకు ఉచితంగా సిల్వర్ (తెల్ల పొన్న) మొక్కలను అందజేసింది. వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయాన్ని సమకూర్చే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో క్లస్టర్ సమన్వయకర్తలు శెట్టి శంకర్, రాజన్న, గోపినాయక సూరిబాబుపాలుపంచుకున్నారు. సిల్వర్ మొక్కల పెంపకం రైతులకు దీర్ఘకాలికంగా ఆర్థిక ప్రయోజనాలనుచేకూరుస్తుందని, ఇది భూసారాన్ని పెంపొందించడంలో కూడా తోడ్పడుతుందని వారు వివరించారు. పీఎన్‌పీ ఆగ్రో ఫారెస్ట్రీ సంస్థ పర్యావరణ పరిరక్షణకు, రైతుల ఆర్థికాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉచిత పంపిణీ పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్రంలో 11 సంవత్సరాల చేసిన సంక్షేమంపై ప్రచారం చేయాలి.

బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు.





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 14:-** కేంద్రంలో ఎన్డీఏ కూటమి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు, విధివిధానాలపై విస్తృత ప్రచారం చేయాలని బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురస ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో రాష్ట్ర జాతీయ పార్టీ ఇచ్చిన మొక్కలు నాటే కార్యక్రమం, వికసిద్ భరత్ సంకల్ప సభ, యోగా దినోత్సవం, శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్, ఎమర్జెన్సీ రోజు కార్యక్రమాలు అమలు చేయుట వంటి వాటిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లినప్పుడే ప్రజలలో అవగాహన ఆదరణ ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు కార్యాచరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు బోనంగి బాలయ్య పడాల్, బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కదుల్ల శ్రీను, పాడేరు మార్కెట్ చైర్మన్ ఎం మంగతల్లి, శ్రీను, గొర్లి సోమేశ్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## దేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ





**గాజువాక:పెన్ పవర్ ,జూన్ 14** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీలో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ప్రతి వారం నిర్వహించే అన్న సమారాధన ఘనం గా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త కాతా బాలకృష్ణ పాలుగొన్నారు .వేపగుంట ప్రాంతం చెందిన సూర్యరత్నం, సింహాచలం, మరియు భడదకుసల్ వంశీ వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు. తుంపాల తాతారావు జ్ఞాపకార్థం వారి కుమారులు మధు ప్రసన్న దంపతులు ఆలయానికి విద్యుత్ సరఫరా అంతరాయం రాకుండా ఇంవేటర్నుఇన్వెటర్ బహుకరించారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే స్వామివారిని ఏడు వారాలు దీక్షపుని స్వామి వారిని నిష్టగా పూజలు చేసే దీక్ష విరమించుకొని మనసులో కోరికలు ఏమైతే ఉన్నవా స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయ అర్చకులు తాతాచార్యులు , మణికుమార్ ఆచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంటకోటరాజు,కొవిరిజానకి,సావిత్రమ్మ,రామలక్ష్మి ,సావిత్రి ,హిమజా,స్వతి ,%+%.పద్మ, చిన్నమ్మల్లు , కాంతమ్మ ,గౌరీ, సావిత్రి, శ్రవణ్, సత్యవతి, లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ, మంగమ్మ, బావనమ్మ, సంతు, చాముండేశ్వరి మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణకు కఠిన చర్యలు

- గంజాయి అక్రమ రవాణకు పాల్పడి, ఆస్తులు సంపాదిస్తే,అటాచ్ చేస్తాము
- గంజాయి కేసుల్లో అరెస్టుకాబడిన నిందితులపై లోతైన దర్యాప్తు చేపడుతున్నాం
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూన్ 14** :గంజాయి అక్రమ రవాణ, విక్రయాలు, వినియోగంకు పాల్పడి, జిల్లాలో పట్టుబడిన కేసుల్లో, అరెస్టుకాబడిన నిందితులు సంపాదించిన అక్రమ ఆస్తులను ఫ్రీజ్ చేసేందుకు చర్యలు చేపుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 14న తెలిపారు. గంజాయి అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలతో ఈ తరహా కేసుల్లో మరింత లోతైన దర్యాప్తు చేప డుతూ, వారు సంపాదించిన స్థిర, చరాలస్తులు, బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తున్నామని, బాధ్యులైన వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గంజాయి అక్రమ వ్యాపారులను హెచ్చరించారు.జిల్లాలో గంజాయి అక్రమ రవాణ, నిల్వలు, విక్రయాలు, వినియోగంకు పాల్పడే వ్యక్తులపై ఇప్పటికే పలు కేసులు నమోదు చేసామన్నారు. ఈ కేసుల్లో పట్టుబడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం కాకుండా, అందుకు బాధ్యులైన ప్రధాన నిందితులపై కూడా కేసులు నమోదు చేస్తున్నామన్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. గంజాయి అక్రమ రవాణ, వ్యాపారాలను నియంత్రించేందుకు వారు సంపాదించిన అక్రమ ఆస్తులను కూడా స్వాధీనం చేసుకునే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో నమోదైన గంజాయి కేసుల్లో అరెస్టుకాబడిన ప్రధాన నిందితుల బ్యాంకు ఖాతాలను, కొనుగోలు చేసిన వాహనాలు, భూములు, ఇండ్లను, ఇతర స్థిర, చరాస్తుల వివరాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఎస్.కోట పోలీసు స్టేషనులో నమోదైన రెండు గంజాయి కేసుల్లో ఇద్దరు నిందితుల నుండి సుమారు రూ.2.5 కోట్లు ఆస్తులను ఫ్రీజ్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.విశాఖపట్నంలో నివాసం ఉంటున్న శెట్టి ఉమా మహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ అలియాస్ పుతిన్ అనే వ్యక్తిపై ఇప్పటికే అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం, విశాఖపట్నం సిటీ పరిధిలో ఏడు గంజాయి కేసులు నమోదైనట్లు,లాభసాటి వ్యాపారంగా భావించి, గంజాయి అక్రమ రవాణ కు పాల్పడుతున్నట్లు, అతనికి కుటుంబ సభ్యుల పేరున వివిధ ప్రాంతాల్లో స్థలాలను కొనుగోలు చేసినట్లు, సంపాదించిన అక్రమ ఆస్తుల విలువ రూ.1,97,62,965/- ఉంటుంద ని గుర్తించి,నిందితుడి అక్రమ ఆస్తులను ఎవరికీ విక్రయించకుండా చట్ట పరిధిలో ఫ్రీజ్ చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా ఒడిస్సా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా నందపూర్ మండలం, బసుపుట్ గ్రామం, సోబాపుట్ వార్డుకు చెందిన పతి ఖిల అలియాస్ గురు (32 సం.లు)కు చెందిన గత కొన్ని సంవత్సరాలుగా గంజాయి అక్రమ రవాణ చేస్తూ, వివిధ ప్రాంతాలకు గంజాయిని తరలిస్తున్నట్లు, వచ్చిన అక్రమ సంపాదనతో రూ.42,70,000/-ల విలువైన స్థిర, చరాస్థులను సంపాదించినట్లుగా గుర్తించి, వాటిని కూడా ఫ్రీజ్ చేసామన్నారు.గత రెండు సంవత్సరాల్లో జిల్లా పోలీసుశాఖ గంజాయి నియంత్రణకు విస్తృతంగా దాడులు నిర్వహి స్తూ, గంజాయి అక్రమ రవాణకు కఠిన చర్యలు చేపట్టిందన్నారు. గంజాయి అక్రమ రవాణకు పాల్పడిన వారిపై 2024 సం.లో 83 కేసులు నమోదు చేసి, 268మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 30వాహనాలను, 2,157 కిలోల గంజాయి, 78 గ్రాముల నల్లమందు సీజ్ చేసామన్నారు. అదే విధంగా 2025 సం. లో ఇప్పటి వరకు 52 కేసులు నమోదు చేసి,155 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 346 కిలోల గంజాయి, 21 వాహనాలను సీజ్ చేసామన్నారు.

ప్రజలందరూ చట్టాలను గౌరవిస్తూ, మాదక ద్రవ్యా రవాణ, అక్రమ రవాణ, విక్రయాలు, వినియోగానికి దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ తరహా వ్యాపారాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అక్రమ వ్యాపారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తీవ్రంగా హెచ్చరించారు.

# దక్షిణంలో రూ. 3.78కోట్లు తో అభివృద్ధి పనులకు శ్రీ కారం





- 55 లక్షలతో ముఖద్వారాల నిర్మాణం కొరకు శంకుస్థాపన
- ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తగ్గేదే లేదు... ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- రాష్ట్ర అభివృద్ధి కూటమి లక్ష్యం
- శంకుస్థాపన చేసిన మేయర్ పీలా శ్రీనివాస్ ఎమ్మెల్యే వంశీ శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ లు, కూటమి నేతలు
- 31, 33, 34, 36, 37, 38 వార్డులలో పండుగ వాతావరణం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 14** :దక్షిణం నియోజకవర్గం పరిధిలో రూ.3.78 కోట్ల అభివృద్ధి పనులకు మేయర్ పీలా శ్రీనివాస్, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శ్రీనివాసారి, కార్పొరేటర్ లు శ్రీకారం చుట్టారు. శనివారం ఆయా వార్డుల్లో జరిగిన 21 వర్క్స్ కీ సంబంధించి 3 కోట్ల డబ్బై ఎనిమిది లక్షలు పైచిలుకు అభివృద్ధి పనులకు కూటమి నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా ఆయా వార్డుల 31, 33, 34, 36, 37, 38 కార్పొ రేటర్లతో కొబ్బరికాయ కొట్టి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ మాట్లా డుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా నూటికి నూరు శాతం అమలు చేస్తామని వెల్లడించారు. అవినీతికి తావు లేకుండా అభివృద్ధి చేయడంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయక త్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో తమ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పేదవాడి సంక్షేమం అభివృద్ధి కూటమి లక్ష్యమని వంశీ తెలిపారు. దశాబ్దాల కాలంగా వెనుకబడిన దక్షిణ నియోజకవర్గాన్ని పూర్తిగా ఆధునికరించి రూపులేఖలు మారుస్తామన్నారు. దీనిలో భాగంగానే నేడు 31 వ వార్డులో 25.50 లక్షలకు గానూ బొమ్మన బ్యాక్ సైడ్ ప్రాంతంలో 10 లక్షలతో సీసీ డ్రైన్లు, 5 లక్షల వ్యయంతో గంగుల గడ్డ ఆపోజిట్ గోడ నిర్మాణం, 4 లక్షలతో చాకలి గెడ్డ వద్ద ఆర్ సి సి ర్యాంపు నిర్మాణం, మరో 6.50 లక్షలతో గొల్లల పాలెం లో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. 34వ వార్డులో రూ. 39.75 లక్షల అభివృద్ధి పనులకు గాను 19.95 లక్షల వ్యయంతో భూపేష్ నగర్ లో నాయుడమ్మ ఫంక్షన్ హాల్ రోడ్డు లో గల ఎస్ డబ్ల్యు డ్రైన్లు, రైల్వే ట్రాక్ వద్ద 19.8 లక్షల రూపాయలతో ఎస్ డబ్ల్యు డ్రైన్ల నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేయిస్తామన్నారు. 36వ వార్డు లో 44.90 లక్షల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో 21.9 లక్షలతో మమతా వారి వీధిలో కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు. రూ. 20 లక్షలతో రంగిరీజు వీధి ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ కోసం గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం మరో రూ.24.90 లక్షలతో ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం త్వరలో పూర్తవుతుందన్నారు. అలాగే 38 వార్డులో 74.63 లక్షల అభివృద్ధి పనులకు గానూ19.90 లక్షలతో అసిపాప వీధిలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, 19.90 లక్షలతో

గొల్ల వీధిలో సిసి రోడ్లు, డ్రైన్లు, 9.97 లక్షలతో కొత్త జాలరి పేట కమ్యూనిటీ హాల్ ఆధునికరణ, 14.80 లక్షలతో జబ్బరి తోట కమ్యూనిటీ హాల్ కు నిర్మాణానికి ఆధునీకరణ పనులు ప్రారంభించామన్నారు. 38వ వార్డులో 1.23 కోట్ల రూపాయలతో కేవలం సిసి రోడ్లు, డ్రైన్లకు శ్రీకారం చుట్టామన్నారు. 17.79 లక్షలతో శివాలయం వీధి గాంధీ పార్కు అభివృద్ధి, 16.84 లక్షలతో కేదాంబరీ, టెక్కలి వారి వీధిలో, 19.56 లక్షలతో వెంకు బాయ్ వీధిలో, 15.68 లక్షలతో సోల్జర్ పేటలో , గాజుల వీధి లో 18.70 లక్షలతో, రూ. 16.73 లక్షలతో కంచరవీధిలో, విజిహెచ్ పంజా జంక్షన్లో 17. 80 లక్షల వ్యయంతో సిసి రోడ్లు సిసి డ్రైన్లు పనులు ప్రారంభించామన్నారు. 33 వార్డ్ ఎస్ సి కాలిని వద్ద 8.60 లక్షలతో ముఖ ద్వారం, 34 వార్డ్ కొబ్బరి తోట వద్ద 8.49 లక్షలతో , 36 వార్డ్ మంతా వారి వీధి వద్ద 9.33 లక్షలతో ముఖద్వారం, 36 వార్డ్ సున్నపు వీధి వద్ద 9.30 లక్షలతో ముఖ ద్వారం, 37 వార్డ్ లో కొత్త జాలరిపేట వద్ద 10.45 లక్షలతో ముఖ ద్వారం, 38 వార్డ్ లో 15.22 లక్షలతో కొత్త అగ్రహారం , ముఖర్జీ వీధి వద్ద ముఖద్వారం నిర్మాణం కొరకు శంకుస్థాపనలు చేశారు. దక్షిణ నియోజకవ ర్గంలో అత్యధికంగా నిరక్షరాస్యులు పేదవాళ్లు ఉన్నారని వారి సమస్యల పరిష్కారం మేరకు పై అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు , ఈ ఈ నరసింహ , డి ఈ వెంకటేష్ గారు, ఏఈ షమీమ్, జనసేన ఫ్లోర్ లీడర్ శ్రీమతి వసంత లక్ష్మి జికే, కార్పొరేటర్ లు , 36 వార్డ్ కార్పొరేటర్ మేరీ జోన్స్ రాజు, 38 వార్డ్ కార్పొరేటర్ విజయ లక్ష్మి నర్సింహ చారి , ఆయా వార్డుల కార్పొరేటర్లు,జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్, స్టేట్ డైరెక్టర్ రూప, మార్కెట్ కమిటీ సభ్యులు తాతారావు గారు, టిడిపి, బిజెపి వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకం పూర్తిస్థాయిలో అందించాలి.




భారత విద్యార్థి ఫెడరేషన్ .

**చింతపల్లి పెన్ పవర్ జూన్14:-** చింతపల్లి మండల కేంద్రంలో తల్లికి వందనం పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలంటూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి జీవన కృష్ణ డిమాండ్ చేశారు. చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి షరతులు లేకుండానే తల్లి ఖాతాలో 15000 ఇస్తానని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం 13000 జమ చేయడం సరైనటువంటి విధానం కాదంటూ ,ఇలాంటి పద్ధతిని మార్చుకోవాలని ఎస్ ఎఫ్ ఐ అల్లూరి జిల్లా కార్యదర్శి జీవన కృష్ణ కోరారు.ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినటువంటి నారా చంద్రబాబునాయుడు గారు మాట వెనక్కి తీసుకోవడం సిగ్గుచేటునారు. ఈ విధానం పై చింతపల్లి ఎస్ఎఫ్ఐ మండల కమిటీ పూర్తిగా వ్యతిరేకిస్తూ, ప్రతి యొక్క విద్యార్థిని విద్యార్థులకు 15000 నుంచి 2000 తీసేసి 13000 ఇవ్వడం న్యాయం కాదంటూ కూటమి రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలంటు చింతపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ బృందం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్ఎఫ్ఐ మండల మండల కమిటీ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## మెగా ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**ముఖ్యఅతిథిగా దక్షిణ శాసనసభ నియోజకవర్గ సభ్యులు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 14** :జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ గుర్తించిన వారికి, మరియు కంటి సమస్యలతో బాధపడుతున్నా వారికి శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని, వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద సంస్థ నందు నిర్వహించారు ఈ కంటి వైద్య శిబిరంలో దాదాపు 200 మంది ఓ.పి కి హాజరయ్యారు 44 మంది ఆపరేషన్ నిమిత్తం ఎన్ని కయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ శాసనసభ నియోజకవర్గ సభ్యులు వంశీకృష్ణ విచ్చేసి, కంటి శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం అనాధాశ్రమంలో వృద్ధులను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని, వృద్ధులకు వస్త్ర దానం చేశారు వివేకానంద సంస్థ ఏర్పాటు చేసిన అన్న దానం కార్యక్రమంలో పాల్గొని భోజనాలను వడ్డించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతూ వివే కానంద సంస్థ వారు అలు పెరగని నిత్య సేవా కార్య క్రమాలతో రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి వైద్య శిబిరాలు బి.పి,షుగర్ కాపుల,గుండె సంబంధిత క్యాంపులు, జనరల్ క్యాంపులు,అన్న దాన కార్యక్రమాలతో నిత్య అలుపెరగని సేవా కార్య క్రమాలు అందిస్తున్న వివేకానంద సంస్థ వారిని ఆయన అభినందించారు.

ఈ కార్య క్రమంలో వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు కూటమి నాయకు లు పాల్గొన్నారు.



## బీజేపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చెయ్యాలి

- మండల బీజేపి కార్యకర్తలకు దిశ నిర్దేశం.
- అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 14.**బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపి అధ్యక్షురాలు మఠం శాంతకుమారి అన్నారు. ఆమె శనివారం మండల నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పడి పదకొండేళ్ళు పూర్తి కావడంతో కేంద్రంలో నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన తీసుకువెళ్లాలని ఉద్దేశ్యంతో శనివారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కొర్ర సుబ్బారావు ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలకు క్లుప్తంగా వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు ముగిసిందన్నారు. బీజేపీ శ్రేణులు నిరంతరం ప్రజల్లో ఉండాలని, బీజేపీ మోదీ నాయకత్వంలో సాధించిన విజయాలను, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రెయ్యల మత్యరాజు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఎం గోపాల్ పాత్రుడు, ప్రధాన కార్యదర్శి ఆర్. నాగభూషన్, మాజీ మండల అధ్యక్షుడు వంతాల లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి రెయ్యల నారాయణ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు వనుగు కర్రిబాబు, కార్యదర్శి బి.శుభన్ లతో పాటు ఎస్. బలరాం, బి.బలోక్ దొర, జె.జగన్నాధం, జి.లక్ష్మిబాబు, సుంకరన్న, కిరణ్, ఆర్.జయరాం తదితరులు పాల్గొన్నారు.

# పశువుల జాగా లో,,"పెద్దల పాగ"





- చలనంలేని అధికారులు
- సర్వేనెంబర్ 26,27 లో భూ ఆక్రమణలు,పక్కా నిర్మాణాలు
- అధికారులు చేసేది ప్రభుత్వ ఉద్యోగం వెలగబెట్టేది ప్రైవేటు వ్యక్తుల ఊడిగం
- ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు బోరింగ్,నిద్రవస్తలో ప్రభుత్వ యంత్రాంగం
- పాతుకుపోయిన పట్టణ ప్రణాళిక అధికారులు"భూ అక్రమనలకు వారే కారణం"

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్14:**తూర్పు నియోజకవర్గం 13వ వార్డు సర్వేనెంబర్ 26 27 రామకృష్ణాపురంలో ప్రభుత్వ భూములలో రెవెన్యూ మరియు పట్టణ ప్రణాళిక అధికారుల అండదండలతో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి.

విచిత్రం ఏమిటంటే ప్రభుత్వ ఆస్తులను కాపాడండిఅంటూ ప్రజలు పలుమార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు చేసినా ఇవేమీ పట్టని'పట్టణ ప్రణాళిక'విభాగ అధికారులు. జరుగుతున్న నిర్మాణాలు ఆక్రమణలపై సంబంధిత అధికారులను అడిగినా వారు అందుబాటులో ఉండరు ఫోన్ చేసిన ఫోను తియ్యరు. నిర్మాణం పూర్తయి గృహప్రవేశం చేసే వరకు వారు అందుబాటులో ఉండరు అందుబాటులోఉన్నా వారికి ఆ సమయంలోనే అనారోగ్యంతో కొన్ని రోజులు సెలవులపై వెళ్లిపోతుంటారు ఈలోగా నిర్మాణాలు పూర్తయి వారు గృహప్రవేశం కూడా చేస్తూ ఉంటారు.తరువాత కొన్ని సెక్షన్ల ద్వారా అక్రమ నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చామని చర్యలు చేపడతామని చెప్పి మమా అనిపిస్తుంటారు.ఇది ఇక్కడి పట్టణ ప్రణాళిక మరియు సచివాలయ ప్లానింగ్ అధికారుల తీరు.

జరుగుతున్న నిర్మాణాలు లేక భూ అక్రమాలపై ప్లానింగ్ అధికారులను అడిగినా ప్రజాప్రతినిధులను పేరు చెప్పడం ఆనవాయితీగా మారిపోయింది.ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.అనధికార నిర్మాణాలు భూఆక్రములు చేసిన వారికి అధికారులే సలహాలు సూచనలు వారికి తెలియజేస్తూ ఉదాహరణకు ప్రభుత్వ సెలవు దినాలలో పనులు పూర్తి చేసుకోవాలని నిర్మాణం పూర్తయిన వెంటనే పెయింట్ వేసుకోవాలని అదే సమయంలో ఇంటిలో నివాసం ఉండాలన్న ప్రధాన సలహాలు. అధికారులే అన్ని చూసుకుంటున్నప్పుడు పెద్దలతో పనేముంది.ఇలాంటి ఘటనలు రామకృష్ణ పరిసర ప్రాంతాలు జరుగుతున్న ఇప్పటికీ ఏ ఆక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టడం గాని, ప్రభుత్వ భూములను స్వాధీన పరుచుకోవాలని ఈ ప్రాంతంలో జరగలేదు. ఇలాంటి వారిపై అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములలో ప్రభుత్వ భూమిగా గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ స్థలాలలో నిర్మాణం చేపట్టిన వారిపై ప్రభుత్వం చర్యలు చేపట్టి స్వాధీనపరుచుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయమై స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ను వివరణ కోరగా ప్రభుత్వ భూములలో నిర్మాణాలపై అధికారుల నుంచి తనకు స్పష్టత లేదని, ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు పలుమార్లు తెలియపరిచినా బోర్డులను ఏర్పాటు చేయలేదని, రామకృష్ణాపురం లో ప్రభుత్వ భూమిలో అనధికారకంగా వేసిన బోర్వెల్ త్రవ్విన సంగతి తమ దృష్టికి రాలేదని సమీపంలో నిర్మించిన నిర్మాణం విషయమై అధికారులతో చర్చించి రామకృష్ణ పురం లో జరుగుతున్న అనధికార నిర్మాణాలపై చర్యలు చేపడతానని ఆమె తెలియజేశారు.



## పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం..


**కర్నూలు బ్యూరో , పెన్ పవర్ జూన్14:**రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లాకు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విధ్యాభివృద్ధికి చాలా కృషి చేస్తున్నదని పరిశ్రమలు, వాణిజ్యం అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కర్నూలు పట్టణ ఉస్మానియా కాలేజీ ఆవరణలో నిర్మించిన రాష్ట్రీయ ఉచ్ఛతర శిక్ష అభియాన్ (రూసా) ఆధ్వర్యంలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు అండ్ సిబ్బందిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. ఉస్మానియా కళాశాల పూర్వపు విద్యార్థి అయిన నేను రాష్ట్ర మంత్రిగా రూసా నిర్మించిన అదనపు తరగతుల భవనాల ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాలలోని సిబ్బంది అందరితోనూ తనకు పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న వారిలో చాలా మంది విదేశాల్లో స్థిరపడ్డారని, రాజకీయాల్లో కూడా బాగానే రాణిస్తున్నారని తెలిపారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ బస్తిపాటి నాగరాజు, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్లు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి టీ.జీ.భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ముజామిల్, సెక్రటరీ, కరస్పాండెంట్ ఆజ్రా జావేద్, రూస ఇంచార్జ్ డాక్టర్ ఎస్.గజని, కార్పొరేటర్ పరమేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తోతాపురి మామిడి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

- వైయస్ఆర్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి
- మామిడికి గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం చేసిన ప్రకటన కేవలం మాటలకే పరిమితమైంది
- చిత్తూరు జిల్లాలోని అనేక చోట్ల మామిడి రైతులు రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తుంది
- టోకెన్ల పేరుతో నిబంధనలు పెట్టి రైతులను ఫ్యాక్టరీల చుట్టూ తిప్పుతున్నారు



**తాడేపల్లి: పెన్ పవర్ జూన్14:** చిత్తూరు జిల్లా తోతాపురి మామిడి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వైయస్ఆర్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లాలో తోతాపురి కిలో రూ.8కి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ఇది అమల్లోకి రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంవీఎస్ నాగిరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. కొన్ని చోట్ల అతికష్టం మీద ఫ్యాక్టరీలు రూ.6కు కొనుగోలు చేస్తామని చెబుతున్నాయని, ఇదీ కూడా కొన్ని రోజుల ముచ్చటేనన్ని రైతులు దిగాలు చెందుతున్నారన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే...

ఏపీ హార్టికల్చర్ స్టేట్, ఇందులో ప్రధానంగా మామిడి పంట పండిస్తున్నారు, రైతులకు మామిడి ధర వస్తేనే సంతోషంగా ఉంటారు, ప్రస్తుతం తోతాపురి రకం మామిడి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో పండిస్తున్నారు, కానీ జ్యూస్ ఫ్యాక్టరీలు మాత్రం కొనుగోలు చేయడం లేదు, గతంలో జగన్ గారు సీఎంగా ఉన్న సమయంలో ప్రభుత్వమే ఫ్యాక్టరీలతో కొనుగోలు చేయించింది, కానీ ఈ ఏడాది ఫ్యాక్టరీలు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయడం లేదని రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు, ధర్నాలు చేస్తున్నారు, ప్రతి ఫ్యాక్టరీ దగ్గర ప్రభుత్వం నిర్ణయించిన ధర అందిందా లేదా అనేది ప్రభుత్వమే ఒక టీమ్ ఏర్పాటు చేసి పరిశీలించాలి, తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి, మామిడికి గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం చేసిన ప్రకటన కేవలం మాటలకే పరిమితమైందన్నారు.

## పెద్దిరెడ్డిని తాడిపత్రి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

**హైకోర్టు ఆదేశాలను పట్టించుకోకపోవడం పట్ల మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం**




**అనంతపురం: పెన్ పవర్ జూన్14:** తాడిపత్రికి వెళ్లకుండా పోలీసులు.. తనను అడ్డుకోవడం పట్ల మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాలను ఏపీ పోలీసులు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి. తాడిపత్రిలో టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి కనుసన్నల్లో పోలీసులు పనిచేస్తున్నారని ఆరోపించారు. అలాగే, తనను చూసి జేసీ ప్రభాకర్ రెడ్డి భయపడుతున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు.

అనంతరం, ఆయన మాట్లాడుతూ.. 'నేను తాడిపత్రి వెళితే భద్రత కల్పించాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. విశాఖలో ప్రధాన మంత్రి పర్యటన ఉందని.. భద్రత కల్పించలేమని ఎస్పీ జగదీష్ వివరణ ఇస్తున్నారు. ఇప్పటికే ఏడెనిమిది సార్లు నేను తాడిపత్రి పర్యటన వాయిదా వేసుకున్నా. నాకు తాడిపత్రిలో సొంత ఇళ్లు ఉంది.. నా ఇంటికి నేను వెళ్తానంటుంటే పోలీసులు అడ్డుపడుతున్నారు. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి కనుసన్నల్లో పోలీసులు పనిచేస్తున్నారు. నన్ను చూసి జేసీ ప్రభాకర్ రెడ్డి భయపడుతున్నారు

నేను తాడిపత్రి వస్తానని తెలిసిన ప్రతిసారీ.. రౌడీలు, గూండాలు ఉన్న ప్రైవేటు సైన్యాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. తాడిపత్రిలో టీడీపీ గూండాలు మారణాయుధాలతో సంచరిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. తాడిపత్రిలో ఐపీఎస్ అధికారి విధులు నిర్వహిస్తున్నా ఏం ప్రయోజనం లేదు. విచ్చలవిడిగా గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. నేను తాడిపత్రి వెళితే టీడీపీ నేతల అక్రమాల దందా సాగదని జేసీ భయపడుతున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు.

ఇదిలా ఉండగా.. శనివారం ఉదయమే తాడిపత్రి వెళ్లేందుకు కేతిరెడి పెద్దారెడ్డి బయలుదేరారు. వెంటనే ఆయన వద్దకు చేరుకున్న పోలీసులు.. శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండలం తిమ్మంపల్లి గ్రామంలో పెద్దారెడ్డిని అడ్డుకున్నారు. పోలీసులు వాహనాలు అడ్డుపెట్టి మరీ పెద్దారెడ్డిని అడ్డుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా పోలీసులు తీరుపై కేతిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ పోలీసులు.. ఎందుకు అడ్డుకుంటున్నారని.. ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

# తల్లికి వందనం పేరుతో చంద్రబాబు మోసం



**ఆడపిల్లలకు అన్యాయం జరిగితే తోలు తీస్తామన్న లీడర్లు ఎక్కడా?**

**రాజమండ్రిలో ఓ దళిత బాలికకు అన్యాయం జరిగితే మహిళా కమిషన్ కూడా స్పందించడం లేదు**

**బాధితురాలికి సత్యదేవ్‌తో వివాహం జరిపించాల్సిందే**

**వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్**

**తూర్పుగోదావరి: పెన్ పవర్ జూన్14:** తల్లికి వందనం పథకం పేరిట కూటమి ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ మండిపడ్డారు. ఆడపిల్లలకు అన్యాయం జరిగితే తోలు తీస్తామన్న లీడర్లు.. ఇప్పుడు ఎక్కడికి వెళ్లిపోయారని మాజీ ఎంపీ మార్గాని భరత్ ప్రశ్నించారు. రాజమండ్రిలో ఓ దళిత బాలికకు అన్యాయం జరిగితే చివరకు మహిళా కమిషన్ కూడా స్పందించని స్థితిలో ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారాయన. శనివారం ఈ ఉదంతంపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..

"దళిత బాలికకు ఎంత అన్యాయం జరిగితే మహిళ కమిషన్ ఎందుకు స్పందించలేదు. ఈ వ్యవహారంపై చంద్రబాబు లోకేష్, పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదు. ఆడపిల్లకు అన్యాయం జరిగితే తోలు తీస్తామన్న ఆ నాయకులు ఎక్కడికి వెళ్లిపోయారు?. ఏపీలో ఇలాంటి ఘటనలు రోజుకొకటి వెలుగులోకి వస్తోంది. వెలుగులోకి రానివి ఇంకెన్ని ఉన్నాయో?

40 రోజులుగా బాధితురాలు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా ఎందుకు కేసు కట్టలేదు. కలెక్టర్ ఆదేశించే వరకు డీఎస్పీ కూడా ఇన్వాల్వ్ కాకపోవటం దారుణం. ఎవరి రాజకీయ ఒత్తిడితో పట్టించుకోలేదా?. ఈవీఎం ఎమ్మెల్యే ఒత్తిడి చేశారా?. ఈ వ్యవహారం రాష్ట్ర డీజీపీని కలుస్తాం. ఈ ప్రభుత్వం స్పందించి మోసం చేసిన వ్యక్తిని పట్టుకుని బాధితులానికి న్యాయం చేయాలి. బాధితురాలికి సత్యదేవ్‌తో వివాహం జరిపించాలి" అని మార్గాని భరత్ డిమాండ్ చేశారు.

"రాష్ట్రంలో 89 లక్షల మంది విద్యార్థులున్నారు. తల్లికి వందనం కోసం రూ.13,000 కోట్లు ఖర్చు అవుతుంది. బీపీఎల్‌లో ఉన్న వారందరికీ ఈ పథకం వర్తించాలి. అలాంటప్పుడు ఎంతమందికి తల్లికి వందనం లేకుండా చేస్తున్నారు?. వైఎస్సార్సీపీ సానుభూతి పరులను ఆ జబితా నుంచి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. తల్లికి వందనం గతేడాది నిధులు విద్యార్థులకు బకాయి ఉన్నారు. ఎంతమంది విద్యార్థులున్నారో అందరికీ తల్లికి వందనం నిధులు జమ చేయాలి. లేదంటే వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుంది" అని భరత్ హెచ్చరించారు.

బాధితురాలు, ఆమె తల్లిదండ్రుల కథనం ప్రకారం.. మోరంపూడికి చెందిన పులవర్తి సత్యదేవ్ ప్రేమ, పెళ్లి పేరుతో నమ్మించి దళిత బాలికను మోసం చేశాడు. దీంతో బాలిక తల్లిదండ్రులు సత్యదేవ్ వద్దకు వెళ్లి తమ కుమార్తెను వివాహం చేసుకోవాలని అడిగారు. తాను స్వామి మాలలో ఉన్నానని చెప్పాడు. ఆపై ధవళేశ్వరంలోని సీఈఎం ఆసుపత్రిలో గత ఏడాది డిసెంబర్ 17న అబార్షన్ చేయించారు. ఆ తరువాత బాలికను వివాహం చేసుకోవడానికి సత్యదేవ్ నిరాకరిస్తూ వస్తున్నాడు. గట్టిగా నిలదీస్తే.. కులం తక్కువ దానివంటూ దూషించాడు. ఈ నేపథ్యంలో బాలిక, తల్లిదండ్రులు బొమ్మూరు సీఐకి ఫిర్యాదు చేయగా ఇప్పటివరకూ కేసు నమోదు చేయలేదు. నిందితుడు సత్యదేవ్ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అనుచరుడు కావడంతో పోలీసులు కేసు నమోదు చేయకుండా జాప్యం చేస్తున్నారని వైయస్ఆర్‌సీపీ ఆరోపిస్తోంది. వివాహం చేసుకోమని అడిగితే.. పెద్ద సమక్షంలో సెటిల్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నాడని మండిపడుతోంది. ఈ ఘటనపై పోలీసులు వెంటనే దర్యాప్తు చేసి, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తోంది.

# కొండపల్లి ఖిల్లాపై యోగా సాధకుల థిల్లానా..



**ఎన్టీఆర్ బ్యూరో పెన్ పవర్ జూన్14: :** చారిత్రక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన కొండపల్లి ఖిల్లా పై ప్రకృతి రమణీయత మధ్య యోగా సాధకుల థిల్లానా అద్భుతంగా సాగింది. యోగాసనాల శ్వాస లయలతో కొండపల్లి ఖిల్లా పులకించింది. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సారథ్యంలో శనివారం కొండపల్లి కోటపై ప్రత్యేక యోగాసనాల అభ్యసన కార్యక్రమం విజయవంతమైంది. కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఏపీఎన్‌జీజీవో అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్.. వందలాది స్థానికులు, ఉద్యోగులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ..యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా హరిత శోభకు, చారిత్రక ఔన్నత్యానికి నిలువుటద్దంగా ఉన్న కొండపల్లి ఖిల్లాపై యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన చారిత్ర వారసత్వ సంపద అయిన యోగా నేడు విశ్వవ్యాప్తమైందని, బీపీ, మధుమేహం, హార్మోన్ల అసమతుల్యం వంటి జీవనశైలి అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు యోగా రామబాణం అని పేర్కొన్నారు. 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌ను నేర్చుకొని ప్రతిరోజూ యోగ సాధనను భాగం చేసుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలన్నారు. ప్రధాని, ముఖ్యమంత్రి దార్శనికత అయిన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగాసనాలు పునాది వేస్తాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ.. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు నిరాంటంకంగా జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ యోగాసనాల ఆచరణకు రోజులో కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం సొంతమవుతుందని, పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ప్రపంచానికి మన దేశం ఇచ్చిన గొప్ప కానుక యోగా...**

దేశ సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో ఏపీ ఎన్‌జీజీవో ఎప్పుడూ భాగస్వామ్యం అవుతూ తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగ విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి, మంచి ఫలితాలు సాధించేందుకు యోగాసనాల అభ్యసన దోహదం చేస్తుందన్నారు. ఒత్తిడి రహిత జీవితం కోసం యోగాను మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.

**అలరించిన కళాత్మక, సందేశాత్మక సాంస్కృతిక కార్యక్రమాలు..**

%కొండపల్లి ఖిల్లాపై జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ నేపథ్యంతో సాగిన కళాత్మక ప్రదర్శన ప్రేక్షకుల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపింది. మన వీర సైనికుల పోరాట పటిమ, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను గుర్తుచేస్తూ సాగిన ప్రదర్శనపై కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. ఈ ప్రదర్శన యోగాంధ్ర విశిష్టతతో పాటు మనకు మనోధైర్యాన్నించిందని పేర్కొన్నారు. మన వీరసైనికుల త్యాగాలను ఎప్పటికీ మరచిపోలేమన్నారు. శిరీష యోగా అకాడమీ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు యోగా ఔత్సాహికులను ఆకట్టుకున్నాయి.

# 33వ వార్డ్‌లో అంతర్జాతీయ "యెగాంధ్ర"పై అవగాహన కార్యక్రమం

**కావలి పెన్ పవర్- జూన్ 14**

కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు శనివారం 33 వార్డ్ సచివాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల కళ్యాణ్ చక్రవర్తి (చక్రి) ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగ పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల కళ్యాణ్ చక్రవర్తి (చక్రి) మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడే ఒక సాధన. ఇది శ్వాస వ్యాయామాలు, భంగిమలు, ధ్యానం కలయిక. యోగా మానసిక ప్రశాంతత, ఒత్తిడి తగ్గింపు, శారీరక దృఢత్వానికి సహాయపడుతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధకులు గా మారి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పట్నం శివ, సాధు శ్రీధర్, గటం శ్రీను, గురుజల



పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# నాడు జగన్ పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి లేదు

## - నేడు చంద్రబాబు, రాష్ట్రాన్ని అరాచకం నుండి అభివృద్ధి వైపు నడిపించారు -చేజర్ల వేంకటేశ్వర రెడ్డి.

**నెల్లూరు ,పెన్ పవర్ - ప్రతినిధి జూన్ 14**

రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వములో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 12 వ తేదీకి ఏడాది పూర్తి చేసుకొంది. ఈ ఏడాది కూటమి పాలనలో , కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అరాచకం వైపు నుండి అభివృద్ధి వైపు నడిపించింది అని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి అన్నారు. శనివారం కోవూరు లోని తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ నాడు జగన్ పాలనలో అస్తవ్యస్తమైన సకల వ్యవస్థలను చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారు అని జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి పోయినా, ఈ ఏడాది పాలనలో చంద్రబాబు నాయుడు తన కున్న అపారమైన అనుభవంతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువుల, వికలాంగుల పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచారు.జగన్ మోహన్ రెడ్డి పెన్షన్ వెయ్యి రూపాయలను దశల వారీగా ఐదు సంవత్సరాల లో వెయ్యి పెంచితే,చంద్రబాబు నాయుడు ఒకే సారి వెయ్యి పెంచారు అని నాడు కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి ఒక్కరికే అమ్మవడి ఇచ్చారు.నేడు చంద్రబాబు నాయుడు కుటుంబంలోఎంతమంది చదువుకుంటున్న చదువుకుంటున్న అందరికీ



అమ్మకి వందనం ఇచ్చారు అన్నారు. నాడు వైసిపి ప్రభుత్వం లో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 టీచర్ పోస్టులు భర్తీ కోసం మెగా డి ఎస్ సి నిర్వహిస్తుంది అని నాటి వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రంలోని రోడ్లు అన్ని గుంతలమయం అయ్యి ప్రయాణాలు చేయడానికి ఇబ్బందిగా ఉండగా,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్ల రోడ్లు బాగు చేసింది అన్నారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ను వైసిపి ప్రభుత్వం మూసివేస్తే,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేద వారి ఆకలి తీరుస్తుంది అన్నారు. రాజధాని అమరావతి కి కేంద్రం నుండి 15 వేల కోట్లు తీసుకొచ్చి,రాజధాని పనులు పునః ప్రారంభించింది, కేంద్ర సహకారంతో విశాఖ రైల్వే జోన్ సాధించడంతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం కొరకు ప్రత్యేక ప్యాకేజీ ని సాధించింది. నాడు వైసిపి పాలనలో వారి వేధింపులు తాళలేక, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం వదిలి వెళ్లిపోగా చంద్రబాబు నాయుడు కృషితో దాదాపు గా 9.5 లక్షల పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమక వేత్తలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నారు.వీటి వలన దాదాపు ఐదు లక్షల మందికి ఉద్యోగ ఉపాధి కల్పన జరుగుతుంది అన్నారు. గతం లో ధాన్యం తొలిన రైతలకు ఆరు నెలలకు కూడా వారి ఖాతాలలో నగదు జమ అయ్యేది కాదు.నేడు చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ధాన్యం తోలిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలలో ప్రభుత్వం నగదు జమ చేసింది అని 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేస్తున్నారు.వారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది అన్నారు.

# పెళ్లి కానుక అందజేసిన జనసేన నాయకుడు

## జనసేన రాష్ట్ర నా సేన కోసం నా వంత కమిటీ మెంబర్ భోగినేని కాశీరత్తయ్య....



**సీతారాంపురం పెన్ పవర్-జూన్ 17**

సీతారామపురం మండలం మారంరెడ్డి పల్లి పంచాయతీ కి చెందిన . జనసేన నాయకుడువడ్డేపల్లి శ్రీనివాసులు సోదరి వడ్డేపల్లి స్వప్న గారి పెళ్లి కి శ్రీనివాసులు గారు నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ జనసేన ఉదయగిరి నియోజకవర్గ నాయకుడు భోగినేని కాశీ రావు గారిని మాకు కొంచెం ఆర్థిక సహకారం అందించండి అని కోరగా, ఆయన పెళ్లి ఖర్చులకు 5000 రూపాయలు సహకారం అందించారు.. ఈ అమౌంట్ ను జనసేన వీర మహిళ భోగినేని సులోచనమ్మ గారు, జనసేన నాయకుడు భోగీనేని కాశిరత్తయ్య (గాంధీ) లు పెళ్లి కూతురు స్వప్న చేతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరుణాకర్ రెడ్డి గారు, కొత్త జగదీష్, వడ్డే పల్లి శ్రీనివాసులు, నవీన్ . తోట మనోజ్. తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంజి పాఠశాలలో మాక్ యోగా డే

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 14**

చిలకలూరిపేట : స్థానిక ఏఎంజీ పాఠశాల క్రీడా ప్రాంగణంలో పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఏడవ వార్డు సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో యోగా డే నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగినది యోగా వలన కలిగే ప్రయోజనాలు ఏఎంజీ వ్యాయామ ఉపాధ్యాయులు రాజు వివరించి అందరితో యోగాసనాలు చేయించారు అలాగే ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం అందరూ పాల్గొని యోగాతో జీవితాలను ఆరోగ్యంగా చేసుకోవాలని సచివాలయ అడ్మిన్ సాగర్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కే కృపాదానం , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# కావలి రెడ్ క్రాస్‌కు రాష్ట్రస్థాయి అవార్డుల పంట

## ప్రపంచ రక్తదాతల దినోత్సవ పురస్కారాలు అందజేసిన ఆరోగ్యశాఖ మంత్రి





**కావలి పెన్ పవర్ - జూన్ 14**

ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, గుంటూరులోని భారతీయ విద్యా భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తసేకరణలో ప్రతిభ చూపిన పలు రెడ్ క్రాస్ శాఖలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమాత్యులు సత్యకుమార్ యాదవ్ పురస్కారాలు అందజేశారు. 2023-24, 2024-25 సంవత్సరాలకు గాను కావలి రెడ్ క్రాస్ రక్త కేంద్రం ద్వారా నిర్వహించిన శిబిరాలకు 5 అవార్డులు లభించాయి. 2023-24 సంవత్సరంలో ఒక్కరోజులో అత్యధిక సంఖ్యలో రక్తదాతలను సమీకరించి రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం పొందిన సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజషన్ ( టీం సేవియర్స్ ) అధ్యక్షుడు నల్లిపోగు ప్రణీత్ రాష్ట్ర మంత్రి నుండి పురస్కారం అందుకున్నారు. 2024-25 సంవత్సరంలో ఒక్కరోజులో అత్యధికముగా రక్తదాతల సమీకరణలో ద్వితీయ స్థానం సాధించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐ యం ఏ ) తరపున డాక్టర్ టి రమ్య పురస్కారం అందుకున్నారు. 2024-25 సంవత్సరంలో విద్యాసంస్థలలో అత్యధిక సంఖ్యతో శిబిరం నిర్వహించి ప్రథమస్థానం సాధించిన విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరపున ఆ సంస్థ పరిపాలనాధికారి కె రామకృష్ణ పురస్కారం అందుకున్నారు. 2023-24, 2024-25 సంవత్సరాల రక్తసేకరణలో కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం నాన్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతాలలో ప్రథమ స్థానం సాధించగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావులు రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. కావలి వంటి చిన్న పట్టణంలో రక్తదాన ఉద్యమంలో కీలక పాత్ర వహిస్తున్న కావలి రెడ్ క్రాస్ ను పలువురు వక్తలు అభినందించారు. రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, ప్రధాన కార్యదర్శి ఏ కె పరిడా, కోశాధికారి పి రామచంద్రరాజు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు. వరుసగా 8 సంవత్సరాలు ప్రథమ స్థానంలో కావలి రెడ్ క్రాస్ నిలవడానికి సహకరించిన కావలి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలకు, రెడ్ క్రాస్ రాష్ట్ర నాయకత్వానికి కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# "తల్లికి వందనం"పథకం విద్యార్థులకు ఒక వరం"

## మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు.....





**సీతారాంపురం పెన్ పవర్ జూన్ 17**

స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన తల్లికి వందనం విజయవంతమైన సందర్భంగా కూటమి నాయకులు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ. నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. భావితరాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని సీతారాంపురం మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీల మేరకు పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వం. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు పథకం అమలు. పాఠశాలలు ప్రారంభమైన రోజు విద్యార్థుల తల్లిదండ్రుల అకౌంట్లోకి నగదు జమ కావడం ఎంతో అభినందనీయం అని అన్నారు. మండల క్లస్టర్ ఇంచార్జ్ వెంగలశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మంత్రివర్యులు యువనేత నారా లోకేష్ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలుచేసి పిల్లల భవిష్యత్తును బంగారు బాట చేయాలని తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించుకునేందుకు ఇబ్బంది పడకుండా తల్లికి వందనం 11 ద్వారా ప్రతి విద్యార్థికి. మరియు కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి 13000 వారి తల్లి బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్. తెలుగు యువత నాయకుడు సింగాల నాగేశ్వరరావు. జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వాహక అధికార ప్రతినిధి గుర్రం జాషువా ఇజ్రాయిల్. దేవర వెంకటేశ్వర్లు మహా లక్ష్మయ్య. శేఖర్. తోట ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు..

# చంద్రబాబు - పవన్

# నాయకత్వంలో తిరుగులేని అభివృద్ధి

**పార్టీకోసం కష్టపడే వారికే పదవులు అనడానికి హరిబాబే నిదర్శనం**

**కేంద్రమంత్రిగా పెమ్మసాని రాష్ట్రాభివృద్ధితో పాటు, గుంటూరుజిల్లా ప్రగతికి కృషిచేస్తున్నారు.**

**వడ్రాణం హరిబాబు ప్రమాణస్వీకారోత్సవంలో మాజీమంత్రి ప్రత్తిపాటి**









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 14**

పార్టీకోసం కష్టపడే నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత, పదవులు లభిస్తాయి అనడానికి వడ్రాణం హరిబాబే నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం గుంటూరులో జరిగిన గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (జీ.డీ.సీ.ఎమ్.ఎస్) ఛైర్మన్ వడ్రాణం హరిబాబు పదవీప్రమాణ స్వీకారోత్సవంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. కష్టకాలంలో హరిబాబు పార్టీకోసం కష్టపడ్డారు కాబట్టే, హరిబాబుకు తగిన గుర్తింపు లభించిందని, గతంలో కంటే టీడీపీలో పదవులు ఆశించేవారి సంఖ్య పెరిగిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజాభిప్రాయం ప్రకారమే పదవులు ఇస్తామని ఇప్పటికే అధినేత చంద్రబాబు, యువనాయకుడు లోకేశ్ స్పష్టం చేశారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే, ప్రస్తుతం టీడీపీ నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. గుంటూరు ఎంపీ, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్రాభివృద్ధితో పాటు, జిల్లా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. శంకర్ విలాస్ ఆర్వోబీ సహా పలు ప్రధాన ఆర్వోబీల నిర్మాణానికి పెమ్మసాని విశేష కృషిచేశారన్నారు. తనను గెలిపించిన గుంటూరు ప్రజల రుణం తీర్చుకోవడానికి పెమ్మసాని ఎంతో కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

## ఆరోగ్యాన్ని కాపాడడంలో యోగా ఎంతో అవసరం

### డి ఎల్ డి ఓ శ్రీనివాసులు రెడ్డి





**చంద్రశేఖరపురం, పెన్‌పవర్ జూన్ 14**

శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడడంలో యోగా ప్రముఖ పాత్ర పోషిస్తుందని డి ఎల్ డి ఓ శ్రీనివాసులు రెడ్డి అన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు యోగాసనాలు చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్యము యోగాసనాలు , ప్రాణాయామం, ధ్యానం చేయడం ద్వారా మనిషికి శక్తి శాంతి స్థిరత లభిస్తాయని తెలిపారు యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు అని యోగాతో శరీరానికి మనసుకు ఒత్తిడి తగ్గి ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతుందని ప్రతిరోజు ఉదయం పూట అరగంట యోగా చేస్తే అధిక రక్తపోటు మధుమేహం మానసిక ఆందోళనలు వంటి అనేక జీవనశైలి రుగ్మతలను నివారణకు ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిడిఓ ఎల్ బ్రహ్మయ్య, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షేక్ కరిష్మా, మొహమ్మద్ షఫీ ఉల్లా లకు ఆర్థిక సహాయం అందజేస్తున్న షేక్ నాగుల్ మీరా మరియు కమిటీ ప్రతినిధులు





**విజయవాడ రూరల్, పెన్ పవర్, జూన్ 14:**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్డు లో గల ఆజాద్ ముస్లిం కమిటీ కార్యాలయంలో ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ప్రతినిధుల సహకారంతో 42 వ నెల సేవా కార్యక్రమంలో భాగంగా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు %ఖఈ% కాలేషా ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గానికి చెందిన షేక్ కరిష్మా కు , పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మొహమ్మద్ షఫీ ఉల్లా కు ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మరియు కమిటీ ప్రతినిధులు వారు ఇరువురికి ఆర్థిక సహాయం 9000 రూపాయలు అందజేయడం జరిగింది అనంతరం ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ ఒక్కొక్క నెల ఒక్కొక్క నియోజకవర్గంలో సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు కమిటీ ప్రతినిధులు అందరి సహకారంతో ఈ సేవా కార్యక్రమం చేయడం జరిగింది. చెప్పిన మాట మేరకు మొహమ్మద్ షఫీ ఉల్లా కు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 4500 రూపాయలు పెళ్లి ఖర్చుల నిమిత్తం షేక్ కరిష్మా అనే సోదరీమణి కి 4500 రూపాయలు అంద చేయటం జరిగింది ఈ చేసేటువంటి సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ కమిటీలో జాయిన్ అయి తద్వారా పేద ముస్లింలకు వారి కుటుంబాలకు ఏదో ఒక రకంగా సహాయం చేసి వారి కుటుంబాలకు అండగా ఉండే దానికి మీరందరూ ముందుకు రావాలని ఇలాంటి మంచి కార్యక్రమాల్లో మీరందరూ భాగస్వాములు అవ్వాలని మనసారా కోరుకుంటూ మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కమిటీలు బాధ్యతలు తీసుకున్న వారందరూ వారి వారి నియోజకవర్గాలలో డివిజన్లో పేద ముస్లింలను గుర్తించి కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు కమిటీ ప్రతినిధులు అందరితో మాట్లాడి ఏదో ఒక నెల వారికి కూడా సహాయం అందజేసే విధంగా ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా షేక్ సాజిద్ అలీ , కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ , 61,64 డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఎండి రఫీ, ఎండి ఆరిఫ్ ,59వ డివిజన్ ఉపాధ్యక్షులు నాగుల్ మీరా, 64 డివిజన్ సహాయ కార్యదర్శి ఎండి జానీ, స్థానిక పెద్దలు షేక్ హసన్ తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మిట్టపాలెంలో వైభవంగా సీతారాముల కళ్యాణం వేడుకలు









**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 14**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో రామాలయం ఆలయంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనముగా నిర్వహించారు సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వాముల విగ్రహాలకు పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పూలమాలలతో అలంకరించారు సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమమునకు శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ దంపతులు కళ్యాణం చేసినారు అర్చకులు మంకాల శివ ప్రసాద్ శర్మ వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ సీతారామ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు కమనీయ సీతారామ కళ్యాణ మహోత్సవంను వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం అర్చకులు భక్తులకు పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వడపప్పు పానకం పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రామాలయ కమిటీ చైర్మన్ చలువాది తిరుపతయ్య కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు సీతా రాముల కళ్యాణ కళ్యాణ ఘట్టాన్ని వీక్షించేందుకు శ్రీ నారాయణస్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, కోవిలంపాడు ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆమడసాని బాలకేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, కొమ్మినేని వెంకట్రావు,చావా సుబ్బయ్య, పోలవరపు గురవయ్య, మాజీ సర్పంచ్ వాడకొప్పుల విజయమ్మ సత్యం, కేశవరెడ్డి, నాయుడు తిరపతయ్య, పాములపాటి లక్ష్మీ నరసయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యం

### తహసీల్దార్ వెంకటేశ్వరరావు





**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 14**

ఆరోగ్యమే మహాభాగ్యం అని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సాధించడంలో యోగా కీలకపాత్ర పోషిస్తోందని తహసిల్దార్ వెంకటేశ్వరావు అన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో జరుగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అన్నారు. తహశీల్దార్ గ్రామ హెల్త్ సబ్ సెంటరులో యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఉత్పన్నమవుతున్న ఒత్తిడిని తగ్గించడంలో యోగా అమోఘమైన ఆయుధం. ప్రతి ఒక్కరూ యోగా సాధనను తమ దైనందిన జీవన భాగంగా చేసుకోవాలని అన్నారు. యోగ ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుతాయని, మధుమేహం, రక్తపోటు వంటి రోగాలపై అదుపు సాధ్యమవుతుందని తెలిపారు. కరోనా వంటి అంటువ్యాధులు దరిచేరకపోవడానికి యోగా ఎంతో సహాయపడుతుందన్నారు. జూన్ 21న యోగాంధ్ర కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించి రికార్డులు సృష్టించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యోగా పోర్టల్‌లో ప్రతి ఒక్కరు తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. ఈ ఏడాది ఒకే ప్రపంచం ఒకే ఆరోగ్యం నినాదంతో యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. ప్రజలంతా యోగా ప్రాముఖ్యతను గుర్తించి దీన్ని తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో వి.ఆర్.ఓలు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

### ఆహ్వానించిన కొండేపి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్

### జరుగుమల్లి పొన్నలూరు మండలాల్లో విస్తృత పర్యటన

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూన్ 14**

కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ జరుగుమల్లి పొన్నలూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించి వైసీపీ నాయకులైన చెన్నారెడ్డి వెంకటేశ్వర్లను,వైసిపి దళిత నాయకులైన రాఘవలను కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు వారం రోజుల్లో కాంగ్రెస్ పార్టీలోకి వైసిపి నేతలు అనూహ్యంగా





చేరబోతున్నారని సతీష్ తెలిపారు. చేరిన నేతలు మాట్లాడుతూ తాము కాంగ్రెస్ పార్టీలో 35 సంవత్సరాలు కీలకంగా పనిచేశామని రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం వైసీపీలోకి వెళ్ళామని కానీ అక్కడ గౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి తిరుగులేని శక్తిగా నిలుపుతామని నేతలు తెలిపారు.

## ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ









**పెద్దదోర్నాల పెన్ పవర్ జూన్ 14**

మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైఎస్సార్సీపీ టీయూసీ నాయకుడు మరియు సేఫ్టీ డ్రైవర్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి 34 వ జన్మదినాన్ని రోగులకు బెడ్లు 35మందికి శనివారం పంపించేశారు. ఈ సందర్భంగా ఎప్పుడు ఎవరు సహాయం కోరినా ముందుంటూ, వితంతువులకు, మరణించిన వారి కుటుంబాలకు దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అలాంటి సేవామూర్తికి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్. షేక్ పీరా. దుర్గ. గౌతమ్. షేక్ బాషా. తోటి స్నేహితులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# అన్నీ గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ గెలవాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలంలోని 37 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని రఘునాథపాలెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందుకు అనుగునంగా అందరు కృషి చేయాలని . పదవులు అందరికి రావని, పని చేసే ప్రతి కార్యకర్త కాలర్ ఎగరవేసుకునేలా చేస్తానని ఏ ఒక్కరు కంగారు పడవద్దని, కష్టపడే వాళ్లకు పదవులు వచ్చే అవకాశం ఉందని భరోసా ఇచ్చారు. మీరు పదవులలో కూర్చుంటే మీరు నాకు ఇచ్చిన స్థానానికి విలువ ఉంటుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో కులగణన జరిగిందని, కులాగణన చేయగలిగిన దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే ఉందని, రాహుల్ గాంధీ ఆలోచనలతో దేశ ప్రధాని మోడీ కులాగణన చెయ్యక తప్పడం లేదని, రేపు కర్ణాటక లో కులగణన జరుగనుందని, ఎస్సి జనాభా నిష్పత్తి ఆధారంగా ఉద్యోగాలు కూడా ఇస్తా అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని, అభివృద్ధి గురించి నాకు గుర్తు చేయడమే అది అవ్వడం అవ్వకపోవడం నేను చూసుకుంటానని, నేను గెలిచిన తర్వాత రోజు విడిచి రోజు మీ మధ్యలో ఉంటున్నానని, నాకు మీరు ఇచ్చిన గౌరవం జన్మ జన్మలకు మర్చిపోనని, మీ గ్రామాల్లో ప్రతి గ్రామానికి మంచి నీళ్ళు ఇచ్చిన ఘనత నాదే,ఇప్పటికే 5, 6 వందల కోట్ల నిధులు తీసుకుని వచ్చా రఘునాథపాలెం మండలానికి, ఇంకా ఎన్ని వందల కోట్లు అయినా తీసుకుని వస్తానని, 21 వేల కోట్లు రైతు బంధు కింద ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన పథకాలతో పాటు కొత్త పథకాలు కూడా అందిస్తున్నామని,

ఉద్యోగస్తులు వారి బాకీలు, వారికి 5 డీఏ లు పెండింగ్ ఉన్నాయి వారికి 10 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందని, అన్ని గత ప్రభుత్వం చేసి పోయిన ఘనతేనని అన్నారు. , అయిన అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని, మీనాక్షీ నటరాజన్ వచ్చిన నాటి నుండి కష్టపడే వారికి పదవులు ఇవ్వాలని నిర్ణయించారని, మొన్న ఇచ్చిన మంత్రి పదవులలోనూ అందరికీ అవకాశం ఇచ్చామని, పదవులు ఊరికే రావు కష్టపడే వారికే వస్తాయని అన్నారు.

మీరు ఏ గ్రామానికి రమ్మంటే ఆగ్రామానికి వస్తానని, మీరు ఐక్యంగా లేకుంటే మీ మధ్యలో బిఆర్ఎస్ వాళ్ళు గొడవ పెట్టీ వాళ్ళు ఎగేసుకుని పోతారని ముఖ్య కార్తల సమావేశంలో మంత్రి తుమ్మల అన్నారు.

# గచ్చిబౌలి లో పలు పబ్బులపై ఎస్ఓటి దాడులు

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలిలోని పలు పబ్బులపై సైబరాబాద్ ఎస్వోటీ అధికారులు దాడులు నిర్వహించారు.ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్ లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాలను పసిగట్టే శునకాలను వినియోగంచారు. ఈ తనిఖీల్లో నలుగురికి డ్రగ్స్ పాజిటివ్ గా తేలింది. డీజీ ప్లేయర్ శివ సైతం డ్రగ్ పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారించారు. రణ.

## పాలకోడేరులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పర్యటన

## అనుమతుల్లేని భవంతిని కూల్చేయాలని ఆదేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులోని మంగయ్య చెరువు సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అర సెంటు స్థలంలో నిర్మిస్తున్న భవనాన్ని కూల్చేయాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అధికారులను ఆదేశించారు.పాలకోడేరులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవా నికి విచ్చేసిన ఆయన పక్కనే నిర్మిస్తున్న భవనాన్ని చూసి అధికారులను ప్రశ్నించారు.గ్రామకార్యదర్శి గోపి సమాధానమిస్తూ ఈ భవనానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అయినా గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని చంద్రావతి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించేసారని తెలిపారు.

అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే మీరేం చేస్తున్నారని రఘురామ మండిపడ్డారు. ఈ బిల్డింగును వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు.

# తాడిపత్రిలో హై టెన్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:** తాడిపత్రిలో మరోసారి హై టెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి కి రావడానికి సిద్ధమైయారు. అయనను అడ్డుకోవడానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి,టిడిపి నాయకులు,జెసి అనుచరులు సిద్దమయ్యారు,. ఈ నేపథ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్దకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రికి రాకుండా తిమ్మంపల్లి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నోటీసులు ఇవ్వాలని పెద్దారెడ్డి రోడ్డు పైనే బైఠాయించారు.

# శ్రీవారి సేవలో ప్రముఖులు

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.వీఐపీ ప్రారంభ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్న పలువూరు ప్రముఖులు మంత్రి నారాయణ ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ న్ సుబ్రమణ్యన్,మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ.దర్శించుకున్నారు.దర్శనానంతరం ఆయనకి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# దమ్మ్ముంటే నిరూపించండి

# వైసీపీకి లోకేష్ మరో సవాల్

**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లికి వందనం డబ్బులో రూ.2వేలు తన ఖాతాలో పడుతున్నట్లు చేస్తున్న ఆరోపణలను దమ్ముంటే నిరూపించాలని, లేకుంటే చట్టప్రకారం ముందకు వెళతానని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ వైసీపీకి సవాల్ విసిరారు. “తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు లోకేష్ ఎకౌంటులో పడుతున్నాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారు. మీకు 24 గంటలు టైం ఇస్తున్నా.. దమ్ముంటే, అది నిరూపించండి. లేదంటే తప్పు అయిపోయిందని ఆ స్టేట్మెంట్ వెనక్కి తీసుకోండి. లేదంటే, మీ పైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. మీ ఫేక్ ప్రచారంపై కఠినమైన చర్యలు ఉంటాయి” అని వైసీపీని మంత్రి లోకేష్ హెచ్చరించారు.

## ఏపీలో టాలీవుడ్ కు మంచి రోజులేనా

# సీఎంతో పెద్దల భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**
: ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఎట్టకేలకు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఏపీ సీఎం చంద్రబాబును కలవనున్నారు. వాస్తవానికి అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే ముఖ్యమంత్రిని సినీ ప్రముఖులు కలవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఏపీలో మాత్రం ఆ పరిస్థితి కనిపించలేదు. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భం లేదు. అయితే సినీ పరిశ్రమకు చెందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మాత్రం సినీ పెద్దలు కలిశారు. శుభాకాంక్షలు తెలిపారు. పనిలో పనిగా తెలుగు చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించే ప్రయత్నం చేశారు. అయితే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకుందామని సినీ పరిశ్రమ పెద్దలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. త్వరలో మీరంతా సీఎం చంద్రబాబును కలవాలని సూచించారు. అయితే ఇటీవల హరిహర వీరమల్లు సినిమా విడుదల ప్రకటన వచ్చింది. అంతకంటే ముందే సినిమా థియేటర్ల బంద్ ప్రతిపాదన వచ్చింది. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన వచ్చింది. చిత్ర పరిశ్రమ కోసం తాను కృషి చేస్తుంటే తనకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారా? అంటూ పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు తర్వాత జరిగిన పరిణామాలతో ఈ నెల 15న సినీ పరిశ్రమ పెద్దలు ఏపీ సీఎం చంద్రబాబును కలిసేందుకు అపాయింట్మెంట్ తీసుకున్నారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చిత్ర పరిశ్రమ విస్తరించే ప్రయత్నం జరగడం లేదు. కేవలం హైదరాబాద్ కు సినిమా షూటింగులు పరిమితం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ కేవలం సినిమా మార్కెట్ కు పరిమితం అయింది. విశాఖలో షూటింగులు జరుగుతున్నా హైదరాబాద్ స్థాయిలో మాత్రం సాగడం లేదు. అవుట్ డోర్ షూటింగ్ లలో భాగంగా గోదావరి జిల్లాల్లో సైతం మునుపటి మాదిరిగా జరగడం లేదు. విజయవాడ తో పాటు తిరుపతి పరిసర ప్రాంతాలు షూటింగులకు అనుకూలంగా ఉన్నా సినీ నిర్మాతలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అటు విశాఖ మన్య ప్రాంతం సినిమా షూటింగులకు అనుకూలం. అయితే ఏపీలో సినీ పరిశ్రమ విస్తరణకు ఇదే సరైన సమయం. ఎందుకంటే ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమ విస్తరణకు.. ఆ రంగ ప్రముఖులకు కీలక సూచనలు ఇస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోందిసినిమా మాధ్యమం పై ఆధారపడి వేలాది మంది



బతుకుతున్నారు. అలాగే ఇదో ఎంటర్టైన్మెంట్రంగంగా ఉంది. ప్రజలకు వినోదం పంచుతోంది. అయితే సినిమాల మాటున దోపిడీ జరుగుతోందన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. ప్రధానంగా సినిమా థియేటర్ల లో టికెట్ల ధరలు సామాన్యుడికి అందనంత దూరంలో ఉన్నాయి. అక్కడ లభించే కూల్ డ్రింక్స్, ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలంటే సామాన్యుడికి వీలుపడదు. సెలవు రోజున సగటు చిన్న కుటుంబం సినిమాకు వెళ్తే.. జేబులో వెయ్యి రూపాయలు ఉండాల్సిందే. అంతలా బాదుడు ఉంటోంది. ఒక సినిమా పది రోజులు ప్రదర్శిస్తేనే హిట్ టాక్ వచ్చే రోజులు ఇవి. అందుకే ఆ కొద్ది రోజుల్లోనే ప్రేక్షకుడి నుంచి బాదుడు తప్పడం లేదు. అందుకే థియేటర్లకు రాయితీలు ఇవ్వాలి. ఆపై సినిమా షూటింగులకు తగ్గట్టు ఏపీని విస్తరించాలి. స్థానిక కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వాలి. ఇవి చేస్తేనే ఏపీలో సినీ పరిశ్రమ విస్తరిస్తుంది. నలుగురికి ఉపాధి దొరుకుతుంది.రాష్ట్ర విభజనజరిగి 11 సంవత్సరాలు అవుతోంది. కానీ ఇంతవరకు తెలుగు సినీ పరిశ్రమ విస్తరణ జరగలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన తప్ప కార్యరూపం దాల్చలేదు. సినీ పరిశ్రమ ద్వారా తెలంగాణకు ఆదాయం వస్తుంటే.. మార్కెట్ విస్తరణకు మాత్రం ఏపీ ఉపయోగపడుతోంది. చిన్న సినిమాల నుంచి పెద్ద సినిమాల వరకు ఎవరికీ వారే సినిమా టిక్కెట్ల ధర పెంపునకు ఏపీ ప్రభుత్వ అనుమతి తీసుకుంటున్నారు. కానీ ఏపీలో చిత్ర పరిశ్రమ విస్తరించాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఏపీలో చిత్ర పరిశ్రమ విస్తరణకు అవసరమైన అనుకూల పరిస్థితులు ఉన్నాయి. కానీ ఎక్కడో ప్రయత్న లోపం జరుగుతోంది. ఆపై సినీ పరిశ్రమ నుంచి కూడా మద్దతు కరువవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబుకు సినీ పరిశ్రమ పెద్దలు కలవనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ కలయిక మర్యాదపూర్వకంగా కాకుండా.. ఏపీలో పరిశ్రమ విస్తరణ, సగటు ప్రేక్షకుడకు అదనపు బాదుడు లేకుండా వినోదం పంచడం వంటి చర్యలపై దృష్టి పెడితే ఎంతో మేలు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# గద్దర్ అవార్డ్స్ లో గద్దర్ మిస్సింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖ
ఏం చేసినా వివాదమే.. ఏదో ఒక లోపమే.. సోషల్ మీడియాలో రభస అవుతున్నది. ప్రధాన మీడియా దెప్పి పొడుస్తోంది. అయినప్పటికీ రేవంత్ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. చివరికి ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా ఉండడం లేదు.. ఇలా ఎందుకు జరుగుతోందో అర్థం కావడం లేదు. ప్రభుత్వ వైఫల్యమా? విపరీతమైన నిర్లక్ష్యమా? అనేది అంతు పట్టడం లేదు .

అప్పుడెప్పుడో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నంది అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు ఆ పురస్కారాలను ఇచ్చింది లేదు. కెసిఆర్ ప్రభుత్వం మొత్తానికే ఆ అవార్డులను కోల్డ్ స్టోరేజ్ లో పడేసింది. దాదాపు దశాబ్ద కాలంగా తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం తరఫున అవార్డులు ఇచ్చింది లేదు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించి పురస్కారాలు అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలో వాగ్గేయకారుడుగా.. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గద్దర్ స్మృత్యర్థం అవార్డును ప్రకటించారు రేవంత్ రెడ్డి. గద్దర్ పేరు మీద ఉత్తమ చిత్రాలకు, ఉత్తమ నటినటులకు, సాంకేతిక నిపుణులకు, ఇతర బృందాలకు పురస్కారాలను అందిస్తామని వెల్లడించారు. అంతేకాదు అవార్డుల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సినీ నటి జయసుధ, ప్రఖ్యాత నిర్మాత దిల్ రాజులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఉత్తమ చిత్రాలు, ఉత్తమ నటీనటులు, ఇతర సాంకేతిక బృందాలకు అవార్డులను ప్రకటించింది ప్రభుత్వం. శనివారం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు




చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ప్రభుత్వం చేసిన తప్పు వివాదంగా మారింది. సోషల్ మీడియాలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది.గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి సంబంధించి ముద్రించిన ఆహ్వాన పత్రికలో రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజు ఫోటోలను మాత్రమే ప్రచురించారు. గద్దర్ అవార్డుకు సంబంధించిన ప్రతిమను కూడా అందులో ప్రముఖంగా చూపించారు. అయితే టీజీఎఫ్ఏ పేరుమీద ఈ ఆహ్వాన పత్రికను ముద్రించారు. అయితే ఈ ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ముద్రించడం మర్చిపోయినట్టున్నారు. ఆహ్వాన పత్రిక ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో వివాదం మొదలైంది. అసలే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి.. బజార్లో నిలబెట్టడానికి భారత రాష్ట్ర సమితి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఈలోగా ఈ ఆహ్వాన పత్రిక విషయం వెలుగులోకి రావడంతో సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నెగిటివ్ ప్రచారానికి శ్రీకారం చుట్టింది.. ఇన్నేళ్లపాటు అవార్డులు ఎందుకు ఇవ్వలేదు? అనే విషయాన్ని పూర్తిగా మర్చిపోయి%ొ% అధికారంలో ఉన్నప్పుడు గద్దర్ కు అపాయింట్మెంట్ ఇవ్వని విషయాన్ని పక్కనపెట్టి.. రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది.అయితే ఇంత జరుగుతున్నప్పటికీ.. ఇంతలా నెగటివ్ ప్రచారం చోటు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం తరఫునుంచి ఇంతవరకు ఒక్కరు కూడా మాట్లాడలేదు. అఫ్ కోర్స్ ఇటీవల

కాలంలో భారత రాష్ట్ర సమితి ఎన్ని రకాలుగా ఆరోపణలు చేసినా.. ఏ స్థాయిలో విమర్శలు చేసినా.. కాంగ్రెస్ పార్టీ నుంచి స్పందన ఉండటం లేదు. ఆ పార్టీలో అధికార ప్రతినిధులు ఉన్నామంటే ఉన్నారు. పదవుల కోసం పైరవీలు చేయడం తప్ప.. ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడం తప్ప.. వారు పార్టీ కోసం చేస్తున్నది ఏమీ లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇక ఎప్పటి లాగానే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో రెచ్చిపోతోంది. యధావిధిగా కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉండిపోతుంది. పాపం చేసింది కూడా చెప్పుకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీది. చేసే పనిలో ఫర్ఫెక్షన్ వదిలేసి వివాదాల పాలయ్యే దారుణం ఆ నాయకత్వానిది.. పాపం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఎప్పుడు తన తప్పులు సరిదిద్దుకుంటుందో.. ఎప్పుడు వివాదాలకు ఆస్కారం ఇవ్వకుండా చూసుకుంటుందో..

# డుప్లెసిస్ కెప్టెన్సీ అదుర్స్: చివరి ఓవర్లో 9 పరుగులు.. పార్ట్ టైం బౌలర్ మ్యాజిక్



**హైదరాబాద్ పెన్ పవర్:** గెలవాలంటే చివరి ఓవర్లో 9 పరుగులు చేయాలి. ఈ సమయంలో క్రీజ్ లో ఉన్న బ్యాటర్ కంటే కూడా బౌలర్ పైనే ఎక్కువగా ఒత్తిడి ఉంటుంది. విజయానికి చివరి ఓవర్లో 15 పరుగులు ఉన్నప్పటికీ స్టార్ బౌలర్లను సైతం నమ్మలేని పరిస్థితి.


అయితే ఫాఫ్ డుప్లెసిస్ మాత్రమే ఒక పార్ట్ టైం బౌలర్ కు బంతి అప్పగించి తమ జట్టుకు విజయాన్ని అందించాడు. మేజర్ లీగ్ క్రికెట్ లో శనివారం (జూన్ 14) ముంబై ఇండియన్స్ న్యూయార్క్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ లో ఈ సూపర్ చివరి ఓవర్ డ్రామా చోటు చేసుకుంది. 187 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన ఎంఐ న్యూయార్క్.. చివరి ఓవర్లో 9 పరుగులు చేస్తే విజయం సాధిస్తుంది. ఈ దశలో చివరి ఓవర్ వేయడానికి లెగ్ బ్రేక్ స్పిన్నర్ మొహమ్మద్ మొహ్సిన్ సిద్ధంగా ఉన్నాడు. అయితే డుప్లెసిస్ మాత్రం చివరి ఓవర్ న్యూజిలాండ్ పార్ట్ టైం బౌలర్ డారిల్ మిచెల్ చేతికి ఇచ్చాడు. అప్పటికే మూడు ఓవర్లలో 50 పరుగులిచ్చి భారీగా పరుగులిచ్చిన మిచెల్ కు బౌలింగ్ ఇవ్వడంతో సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. మిచెల్ కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టాడు. వేరియేషన్స్ చూపిస్తూ ఆరు చక్కని బంతులను వేశాడు. 9 పరుగులు కావాల్సిన దశలో కేవలం 5 పరు గులే ఇచ్చి మ్యాచ్ ను గెలిపించాడు. నాలుగో బంతికి పరుగులేమీ రాకపోగా.. మిగిలిన ఐదు బంతుల్లో 5 సింగిల్స్ వచ్చాయి. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు నవీన్ ఉల్ హక్, థిల్లాన్ ఉండడం వలన పరుగులు రాలేదు. దీంతో టెక్సాస్ సూపర్ కింగ్స్ 3 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఎంఐ న్యూయార్క్ 8 వికెట్ల నష్టానికి 182 పరుగులకే పరిమితమై 3 పరుగుల తేడాతో ఓడిపోయింది.

# కొత్త క్యాచింగ్ రూల్.. ఇకపై బౌండరీ దగ్గర అలా పడితేనే ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఐసీసీ బౌండరీల దగ్గర పట్టే క్యాచ్ ల విషయంలో మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ క్రికెట్‌లో కొత్త క్యాచ్ నియమాన్ని తీసుకురాబోతున్నాయి. బ్యాటర్ బంతిని బౌండరీని తరలించే క్రమంలో బౌండరీ దగ్గర ఫీల్డర్లు చేసే విన్యాసాలు ఆశ్చర్యకరంగా కనిపిస్తాయి. సిక్సులు, ఫోర్లు వెళ్లే బంతిని ఫీల్డర్లు తమ అత్యుత్తమ ఫీల్డింగ్ సామర్థ్యాలతో అడ్డుకొని అద్భుతమైన క్యాచ్ లు అందుకుంటారు. ఈ క్రమంలో బౌండరీని పదే పదే దాటుతూ ఆ తర్వాత లోపలికి వచ్చి క్యాచ్ అందుకోవడం చూస్తూనే ఉంటాం. ఇలాంటి క్యాచ్ లతో బ్యాటర్లకు అన్యాయం జరుగడమే కాదు.. వివాదాలకు దారి తీస్తున్నాయి. దీంతో ఈ రూల్ కు చెక్ చెబుతూ మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ కీలక ప్రకటన చేసింది. ఈ రూల్ ప్రకారం బౌండరీ లైన్ వెలుపల అనేక సార్లు గాల్లోకి ఎగిరి బంతిని పట్టుకునే క్యాచ్‌లను నాటౌట్ గా పరిగణించనున్నారు. ఫీల్డర్ బౌండరీ రోప్ దాటి ఉన్నప్పుడు బంతిని ఒక్కసారి మాత్రమే తాకగలడు. మొదటి టచ్ తర్వాత, క్యాచ్ పూర్తి చేయడానికి ఫీల్డర్ ఫీల్డ్ లోపలికి రావాలి. గతంలో ఒక ఫీల్డర్ బౌండరీ దాటి బంతిని గాల్లోకి అనేకసార్లు విసిరేయవచ్చు. పాదాలు బౌండరీ లైన్ తాకకపోతే ఎన్ని సార్లైనా బౌండరీ రోప్ టచ్ చేయవచ్చు. కానీ ఇప్పుడు ఒకసారి మాత్రమే బౌండరీ రోప్ దాటాలి. అదే విధంగా బంతిని ఫీల్డర్ మొదటిసారి బౌండరీ వెలుపల నుంచి తాకిన సమయంలో.. అది క్యాచ్‌గా పరిగణించాలంటే ఆ ఫీల్డర్ తప్పనిసరిగా మైదానం లోపల ల్యాండ్ అవ్వాలి. లేకపోతే తన సహచరుడు క్యాచ్ పూర్తి చేసే ముందు ఫీల్డర్ తిరిగి మైదానంలోకి రాలేకపోతే బౌండరీగా లెక్కిస్తారు.

# ట్రోలింగ్ నుంచి స్టాండింగ్ ఒవేషన్ వరకు: బవుమాకు లార్డ్స్ ప్రేక్షకులు అరుదైన గౌరవం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. మూడో రోజు సౌతాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 70 పరుగులు వద్ద బ్యాటింగ్ చేసిన ఈ సఫారీ కెప్టెన్ నాలుగో రోజు 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔటయ్యాడు. నాలుగో రోజు బ్యాటింగ్ కు దిగి ఓవర్ నైట్ స్కోర్ కు ఒక్క పరుగు మాత్రమే జోడించాడు. కమ్మిన్స్ వేసిన ఇన్నింగ్స్ 59 ఓవర్ చివరి బంతిని బవుమా బ్యాట్ ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్ళింది. దీంతో జట్టు స్కోర్ 217 పరుగుల వద్ద సౌతాఫ్రికా మూడో వికెట్ కోల్పోయింది. బవుమా ఔటై పెవిలియన్ కు వెళ్తున్న సమయంలో లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రేక్షకులు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రోటీస్ కెప్టెన్ ఆటకు ప్రేక్షకులు లేచి నిలబడి చప్పట్లు కొడుతున్న

వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. మూడో రోజు ఇన్నింగ్స్ ప్రారంభంలో హామ్ స్ట్రింగ్‌తో ఇబ్బంది పడినా జట్టు కోసం పట్టుదలతో బ్యాటింగ్ చేశాడు. చికిత్స అందించినప్పటికీ.. పరుగెత్తడం కష్టంగా ఉన్నప్పటికీ బవుమా పోరాడిన తీరు అద్భుతమనే చెప్పాలి. మార్కరంతో కలిసి బవుమా మూడో వికెట్ కు 147 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును విజయ తీరాలకు చేర్చాడు.

మ్యాచ్ విషయానికి వస్తే సౌతాఫ్రికా విజయం దిశగా దూసుకెళ్తుంది. నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సఫారీలు ప్రస్తుతం 71 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. ఓవర్ నైట్ బ్యాటర్ బవుమా (66), స్టబ్స్ (8) ఔటయ్యారు. క్రీజ్ లో మార్కరం (120) ఉన్నాడు. సౌతాఫ్రికా గెలుపుకు మరో 40 పరుగులు అవసరం. మరోవైపు ఆస్ట్రేలియా గెలవాలంటే 6 వికెట్లు తీయాల్సి ఉంది.

# గోపీచంద్ 33..ఇద్దరికీ విషమ పరీక్షే!




టాలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్, అండ్ హీమాన్ ఫిజిక్ ఉన్న హీరోల్లో గోపీచంద్ ఒకరు. హరీఓగా కెరీర్ ప్రారంభించి మళ్లీ విలన్‌గానూ నటించి ఆకట్టుకున్న గోపీచంద్ ఆ తరువాత కథానాయకుడిగా తన మార్కు సినిమాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ వస్తున్నారు. అయితే ఇంత టాలెంట్ ఉన్న ఈ హీరో కమర్షియల్ హిట్ మాట విని ఏళ్లవుతోంది. – సీటీమాం– తో ఫరవాలేదు అనిపించుకున్నా కమర్షియల్ బ్లాక్ బస్టర్లని మాత్రం ఇంత వరకు సొంతం చేసుకోలేకపోయాడు.మారుతిని నమ్మి – పక్కా కమర్షియల్ అన్నా..శ్రీవాసుని నమ్మి రామబాణం వేసినా.. కన్నడ దర్శకుడిపై నమ్మకంతో – భీమా– చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరికి శ్రీను వైట్ల హిట్టిస్తాడని విశ్వసిస్తే – విశ్వం– అడ్రస్ లేకుండా పోయింది. హిట్ సినిమా చేయాలని, ట్రాక్‌లోకి మళ్లీ రావాలని గోపీచంద్ చేయని ప్రయత్నం లేదు. ఈ నేపథ్యంలో తను సంకల్ప్‌రెడ్డిని నమ్మి ఓ భారీ యాక్షన్ డ్రామాని చేస్తున్నాడు. – ఘాజీ– సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న సంకల్ప్‌రెడ్డి ఆ తరువాత అంతరిక్షం 9000 KMPH, హిందీతో IB71 సినిమాలు చేసి నిరాశపరిచాడు.

ఇప్పుడు హిట్టు కోసం ఎదురు చూస్తున్న గోపీచంద్‌తో కలిసి ఓ భారీ ఫాంటసీ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుట్టాడు. సిల్వర్ స్క్రీన్స్ బ్యానర్‌పై ఈ మూవీని శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. గోపీచంద్ బర్త్‌డే సందర్భంగా ఈ మూవీ గ్లింప్స్‌తో పాటు హీరో లుక్‌ని విడుదల చేశారు. గ్లింప్స్‌లో గోపీచంద్ లుక్, ఆయన మేకోవర్, వారియర్‌గా కనిపిస్తున్న తీరు సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. కెరీర్ ప్రారంభం నుంచి కొత్త తరహా కథలకు ప్రాధాన్యతనిచ్చే సంకల్ప్‌రెడ్డి ఈ ప్రాజెక్ట్ కోసం సరికొత్త వారియర్ కథని ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. మ్యాచో మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న గోపీచంద్‌కి కావాల్సింది ఇలాంటి కథే కావడం, ఆయన గెటప్ కూడా అందుకు తగ్గట్టుగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరి దృష్టి పడింది.

అయితే చాలా కాలంగా సరైన హిట్టు కోసం ఎదురు చూస్తున్న హీరో గోపీచంద్‌కు, ఘాజీ తరువాత హిట్టు మాట వినని దర్శకుడు సంకల్ప్‌రెడ్డికి ఈ ప్రాజెక్ట్ ఓ విషమ పరీక్ష అని చెప్పక తప్పదు. వీరిద్దరు చాలా కాలంగా సక్సెస్ కోసంఎదురు చూస్తున్న నేపథ్యంలో ఈ సినిమా వారి కెరీర్‌కు కీలకంగా మారనుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సంకల్ప్‌రెడ్డి, హీరో గోపీచంద్ ఈ ప్రాజెక్ట్‌ని నెవర్ బిఫోర్ అనే స్థాయిలో తెరపైకి తీసుకురాగలిగితే అనుకున్నట్టుగా ఇద్దరూ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకోవడం ఖాయం.



హరి హర వీర మల్లు ప్రమోషన్స్ ప్రారంభించిన నిధి అగర్వాల్



ఎత్నిక్ గ్లామ్‌లో శ్రీముఖి యాంక రింగ్ హార్ట్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com